అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 17-10-2023

సంపుటి : 9 | సంచిక : 287 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



ప్రజాస్వామ్యంలో చీకటి కాలం

- పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు జోక్యం చేసుకోవాలి : రాష్ట్రపతికి వివిధ సంఘాల సంయుక్త లేఖ
- న్యూస్‌క్లిక్‌పై కేంద్ర ప్రభుత్వ దాడికి నిరసనగా పీసీఐలో ధర్నా

వివరాలు 13లో..



గుండె చప్పుడు ఆపలేం..

గర్భవిచ్ఛిత్తికి సుప్రీం నో

న్యూఢిల్లీ: తన 26 వారాల గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేయడానికి అనుమతి ఇవ్వాలంటూ ఒక మహిళ చేసిన విజ్ఞప్తిని అంగీకరించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. గర్భం దాల్చిన కారణంగా సదరు మహిళ ప్రాణాలకు తక్షణ ప్రమాదం లేదని, గర్భంలోని పిండం ఆరోగ్యంగా ఉందని ఎయిమ్స్ మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదిక ఆధారంగా సుప్రీంకోర్టు ఈ తుది నిర్ణయానికి వచ్చింది. ప్రసవానికి అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వమే తగిన సమయంలో చెల్లిస్తుందని కోర్టు తెలిపింది. తల్లిదండ్రులు కోరుకుంటే పుట్టే బిడ్డను దత్తత ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటిపి) చట్ట ప్రకారం వివాహిత స్త్రీలు, ప్రత్యేక కేటగిరి కిందకు వచ్చే అత్యాచార బాధితులు, వికలాంగులు, మైనర్లు, అనారోగ్యం, శారీరక బలహీన మహిళలు తమ గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకోవడానికి గరిష్ఠ కాల వ్యవధి 24 వారాలుగా ఉంది. ప్రస్తుత కేసులో ...13లో



సుప్రీంకోర్టుకు ప్రబీర్, అమిత్

ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉగ్రవాద నిరోధక చట్టం (ఉపా) కేసులో తమ అరెస్టును, రిమాండ్‌ను రద్దు చేసేందుకు నిరాకరించిన ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్ ఆర్ విభాగం అధిపతి అమిత్ చక్రవర్తి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన సుప్రీం కోర్టు ...13లో



ఊచకోతలోనూ... రాజకీయమేనా?

పాలస్తీనాలో ఇంతటి దమనకాండ కొనసాగుతున్నప్పటికీ మోడీ ప్రభుత్వం మాత్రం ఇజ్రాయిల్‌కే బాసటగా నిలుస్తోంది. ఈ వైఖరి పశ్చిమాసియాలో అనేక ప్రశ్నలు లేవనెత్తేందుకు అవకాశం కల్పిస్తోంది. ముఖ్యంగా పాలస్తీనా ప్రజలు, దేశంలోని ప్రజాస్వామ్యవాదులు సంధిస్తున్న ప్రశ్నలకు మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. మోడీ ప్రభుత్వ వైఖరి కారణంగా పశ్చిమ యూరప్, ఉత్తర అమెరికాలోని పౌర సమాజంలో దేశ ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. అయినప్పటికీ ఇదేమీ మోడీ సర్కారుకు పట్టడం లేదు. హమాస్ దాడులు జరిగిన తర్వాత మోడీ ఓ ప్రకటన చేస్తూ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నప్పటికీ దానిని భారత్ వ్యతిరేకిస్తుందని చెప్పారు. అయితే అదే సమయంలో దశాబ్దాల తరబడి ఇజ్రాయిల్ సాగిస్తున్న హింసను ఆయన విస్మరించారు. అటు ఇజ్రాయిల్ ఇటు ఇండియా ఇరు దేశాల్లో ప్రభుత్వాల పట్ల ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. దీని నుండి బయటపడటానికి నేతలు ఇద్దరూ ఈ యుద్ధాన్ని ఒక అవకాశంగా వాడుకుంటున్నారని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.

ఇజ్రాయిల్ దుశ్చర్యలకు బీజేపీ ప్రభుత్వ బాసట

- వేలాది మంది సమిధలవుతుంటే ప్రేక్షక పాత్ర
- ప్రపంచ దేశాలలో దిగజారుతున్న భారత్ ప్రతిష్ట

న్యూఢిల్లీ : హమాస్ మిలిటెంట్ల ఏరివేత పేరుతో పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండ విషయంలో భారత ప్రభుత్వ వైఖరి అమానుషంగా ఉంది. ఏడు దశాబ్దాలుగా జరుగుతున్న ఇజ్రాయిల్ దాడులను సమర్థిస్తూ మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది. ఒకవైపు ఇజ్రాయిల్ దళాలు పాలస్తీనాలో మానవ హక్కులను కాలరాస్తూ, వైమానిక దాడులతో నగరాలను నామరూపాలు లేకుండా చేస్తూ, భవనాలను నేలమట్టం చేస్తూ ప్రజలను... చివరికి చిన్నారులను సైతం పెద్ద సంఖ్యలో పొట్టన పెట్టుకుంటున్నాయి. పాలస్తీనా ప్రజలు ఆహారం, తాగునీరు, మందుల కోసం అలమటిస్తుంటే వారికి ఆ నిత్యావసరాలు అందకుండా అడ్డుకుంటూ పైశాచిక ఆనందం పొందుతున్నాయి. పాలస్తీనీయులు విద్యుత్ సౌకర్యం కూడా లేక గాడాంధకారంలో బిక్కుబిక్కుమంటూ భయంతో కాలం గడపాల్సిన దుస్థితిలో సాయం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. పాలస్తీనా-ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధంపై ఈ కేంద్ర ప్రభుత్వం ...5లో

గాజా ఉక్కిరిబిక్కిరి!

- 24గంటల్లో నీరు, విద్యుత్ నిల్వలు ఖాళీ
- ఆస్పత్రుల్లో పరిస్థితులు దయనీయం
- పొంచివున్న ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధులు
- సాయం కోసం ప్రజల ఎదురుతెన్నులు

వివరాలు 5లో

బంగాళాఖాతంలో కలిపేయండి..

కాంగ్రెస్ వస్తే దళారుల రాజ్యం వస్తుంది

- మూడు గంటల కరెంట్ కావాలా? 24 గంటల కరెంట్ కావాలా?
- జనగామలో చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
- భువనగిరి జిల్లాకే యాదాద్రి ఒక బంగారు తునక : జనగామ, భువనగిరి ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్





బీఆర్ఎస్‌లో చేరిన పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/జనగామ/భువనగిరి

"కాంగ్రెస్ పార్టీ మళ్లీ కౌలు రైతుల దుకాణం మొదలుపెట్టిందని.. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటోందని.. అలా మాట్లాడుతున్న పార్టీనే బంగాళాఖాతంలో కలిపేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. సోమవారం జనగామ, భువనగిరి నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. "మళ్లీ కౌలు రైతుల ముచ్చట మాట్లాడుతాండ్రు.. బంజారా హిల్స్‌లో కూడా బంగళాలను కౌలుకు ఇస్తరు.. అక్కడ ఎందుకో కబ్జా కాలమ్ పెడతలేరు..? రైతులను ...13లో

మరో 29 మందికి బీఆర్ఎస్ బీ-ఫామ్‌లు

- సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందజేత
- మొత్తం 98కి చేరిన సంఖ్య

వివరాలు 6లో

ఆడబిడ్డ చనిపోతే ఆరోపణలా?

మీ చెల్లి చనిపోతే ఇలానే మాట్లాడతారా..? : కేటీఆర్‌ను నిలదీసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

- ఆరు పథకాలను తప్పకుండా అమలు చేస్తాం
- డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం : వికారాబాద్‌లో కాంగ్రెస్ బహిరంగ సభ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి, వికారాబాద్ ప్రతినిధి

'ఆడ బిడ్డ ఆత్మహత్య చేసుకుంటే అవమానిస్తూ.. ఏ పరీక్ష రాయలేదంటావా.. ఆది నీకు తగునా, మీ చెల్లినో మీ కాక బిడ్డనో చనిపోతే ఇలానే మాట్లాడతారా..' అంటూ గ్రూపు-2 అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్యపై కేటీఆర్‌ను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిలదీశారు. డిసెంబర్ నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తోందని, ఆరు పథకాలను తప్పకుండా అమలు చేస్తామని, డిసెంబర్ 9వ తేదీన తొలి సంతకం దానిపైనే చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్ మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ చేవేళ్ల ప్రాణహిత ప్రాజెక్టును ప్రారంభించిందని గుర్తు చేశారు. కానీ కేసీఆర్ పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు తెస్తానని చెప్పి నేటికీ తేలేదన్నారు. వికారాబాద్



వరకు ఎంఎంటీఎస్ తెచ్చేందుకు జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. దానికి కేసీఆర్ అడ్డుపడటంతోనే రాలేదని తెలిపారు. ఏ రోజు కూడా ఈ ప్రాంతంలో రాళ్లతో, కర్రలతో కొట్టుకోలేదన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, సోదరి సునీతారెడ్డి కారుపై రాళ్ల దాడి చేయించి ఆ సంస్కృతికి తెర లేపిన ఘనత వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్, ...13లో



మణిపూర్ మండుతుంటే.. ఇజ్రాయిల్ వైపు మోడీ చూపు

- రాహుల్ గాంధీ ఆగ్రహం

న్యూఢిల్లీ : ఓవైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని మోడీ మాత్రం ఇజ్రాయిల్-హమాస్ యుద్ధం పట్ల అధిక ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. మిజోరాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ మాట్లాడుతూ మణిపూర్ హింసాకాండను విస్మరించి ఇజ్రాయిల్‌లో ఏం జరుగుతుందనే దానిపై ప్రధాని, భారత ప్రభుత్వం ఆసక్తి చూపుతుండటం తనకు విస్మయం కలిగిస్తోందని అన్నారు.

ఈ ఏడాది జూన్‌లో తాను మణిపూర్ సందర్శించినప్పుడు అక్కడ చూసిన విషయాలను నమ్మలేకపోయానని చెప్పారు. మణిపూర్‌ను బీజేపీ నాశనం చేసిందని, ఇప్పుడది ఓ రాష్ట్రం కాదని, రెండు రాష్ట్రాలని మైతీ, ...13లో

మంత్రిగారూ... సాక్ష్యాలివిగో...

గ్రూప్స్‌కు దరఖాస్తు చేసిన ప్రవళిక

- సమాచారం తెలుసుకోకుండా మాట్లాడిన కేటీఆర్



(ఫైల్)



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవల హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళిక గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 రాతపరీక్షలకు దరఖాస్తు చేసింది. ఆమె ఆ పరీక్షలకు దరఖాస్తు చేసిన వివరాలు దరఖాస్తు ఫారం, హాల్‌టికెట్లు వెలుగులోకి వచ్చాయి. అయితే ఆమె అసలు గ్రూప్స్‌కే దరఖాస్తు చేయలేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. నిరుద్యోగులు, ఓయూ జేఏసీ నాయకులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు. కేటీఆర్ గారూ... సాక్ష్యాలివిగో అంటూ ప్రవళిక గ్రూప్స్‌కు దరఖాస్తు చేసిన వివరాలను వారు ...13లో



ఓటరు జాబితాపై స్పష్టత ఇవ్వాలి

- రాజకీయ పార్టీలకు చేర్పులు, తొలగించిన పేర్ల జాబితా అందుబాటులో ఉంచాలి : కేంద్ర ఎన్నికల సంఘానికి సీపీఎం, సీపీఐ, ఎస్పీ బృందం వినతి 5లో..

బీఆర్ఎస్‌కు దళిత బంధు గండం?

బడ్జెట్లో ఘనంగా రూ.17,700 కోట్లు కేటాయింపు

- ఒక్కరికి కూడా పథకం అమలు కాని వైనం
- ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్న పేదలు, దరఖాస్తుదారులు
- ఆశల పల్లకిలో ఆశావహులు
- మొదటి విడతలో కొందరికిచ్చి అందరినీ నమ్మించే ప్లాన్..
- ఎన్నికల షెడ్యూల్ వస్తుందని తెలిసినా సర్కార్ తాత్సారం
- అమలుకు రాష్ట్రంలోనే ఇబ్బందులు
- దేశంలో ఏటా 25 లక్షల మందికి ఇస్తామన్న కేసీఆర్ మాట నీటి మూటేనా?

పైసాకూడా ఖర్చుచేయని సర్కారు

అనుకున్నదే జరిగింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్నికల షెడ్యూల్ రానే వచ్చింది. కొత్త పథకాలు, ప్రారంభోత్సవాలకు బ్రేకులు పడ్డాయి. కేవలం ప్రచారం చేసుకోవడానికే తప్ప, జనాలకు, పథకాల లబ్ది చేకూర్చేందుకు దారులు మూసుకుపోయాయి. ఇంతకు ముందే ప్రవేశ పెట్టిన పథకాలు అమలు చేయవచ్చు. కానీ వాటి అమలు తీరు ఓటరును ప్రలోభపెట్టేదిగా ఉండకూడదు. అలా జరిగితే.. ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవడం, వాటిని నిలిపేయటం ఖాయం. జనాలకు ఇక ఎన్నికలే తప్ప.. పథకాల అమలు ఉండబోదు.



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇప్పుడు చర్చలోకి వస్తున్న పథకం.. దళితబంధు. మొదటి విడతగా తూతూ మంత్రంగా కొంత మందికి ఇచ్చి దీనిపై పెద్ద ప్రచారం చేశారు. రెండో విడతకు లిస్టు రెడీ అయ్యింది. ఎంక్వైరీ పూర్తయ్యింది. కలెక్టర్ వద్దకు ...13లో

కారు బేకార్..

రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన

- కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను మోసం చేశాయి: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

నవతెలంగాణ - జమ్మికుంట/బడంగ్‌పేట్

రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని, కారు బేకార్ అవుతోందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సోమవారం కరీంనగర్, రంగారెడ్డి జిల్లాల్లో నిర్వహించిన బీజేపీ జన గర్జన బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు.



ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరుగలేదన్నారు. దేశమంతా అభివృద్ధి ...5లో

అంగన్‌వాడీలకు సమ్మెకాలం వేతనాలు చెల్లించాలి

- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంగన్‌వాడీ ఉద్యోగులకు మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం 24రోజుల సమ్మెకాలం వేతనాలు చెల్లించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె సునీత,పి జయలక్ష్మి, కోశాధికారి పి మంగ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ 11నుంచి అక్టోబర్ 4వరకు తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్ సమ్మెలో ఉన్న జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపారనీ, సమస్యలు పరిష్కరిస్తామనీ, సమ్మెకాలం వేతనాలు ఇస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు.సమ్మెకాలం వేతనం హామీని అమలు చేయలేదని తెలిపారు. వెంటనే ఆ వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

'మీ కడుపునిండా' గ్రాండ్‌గా ప్రారంభం...



హైదరాబాద్ : సీరియల్ నటి శ్రీవాణి గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరమే లేదు. ఆమె ఇప్పుడు నటన నుంచి కొత్త అడుగులు కూడా వేస్తూ ముందుకు వచ్చారు. శ్రీ వాణి భర్త, సీరియల్ నటుడు విక్రమాదిత్య ఓ హెూటల్‌ను ప్రారంభించారు. 'మీ కడుపునిండా, తెలుగువారి రుచులు' అనే హెూటల్ ను విక్రమాదిత్య, సందీప్ మిరియాలతో కలిసి ఏర్పాటుచేశారు. ఇక ఈ హెూటల్‌ను ఏపీ టూరిజం శాఖ మంత్రి రోజా తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా రోజా మాట్లాడుతూ శ్రీవాణి సీరియల్స్ ద్వారా మనందరికీ తెలిసిన వ్యక్తి అని అన్నారు. శ్రీవాణి, విక్రమాదిత్య, సందీప్ లకు తన శుభాకాంక్షలు తెలిపారు. మీ కడుపునిండా అనే పేరు ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మణికొండలో సీనియర్ ఆర్టిస్టులు కానీ యాక్టర్లు గాని ఎంతోమంది ఉంటున్నారు.. సో ఇక్కడ ఉన్న వారందరికీ అందుబాటులో దగ్గరగా ఉండేలా మీ కడుపునిండా అనే ఈ హెూటల్‌ను ప్రారంభించారు, వారికి నా శుభాకాంక్షలు అన్నారు.

టీజేఎస్ - కాంగ్రెస్ పొత్తుపై అధిష్టానానిదే నిర్ణయం

- డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్, తెలంగాణ జన సమితి పార్టీల మధ్య పొత్తుకు సంబంధించిన నిర్ణయం పార్టీ అధిష్టానమే తీసుకుంటుందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల అంశంపై సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ తదితరులతో ఆయన చర్చించారు. ఒకవైపు చర్చలు జరుపుతూనే తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ తొలి జాబితాను ప్రకటించడంపై టీజేఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీలో టీజేఎస్‌ను విలీనం చేయాలని మల్లు రవి కోరడంతో పాటు విలీనమైనా, పొత్తైనా సరే ..కాంగ్రెస్ గుర్తుపైనే పోటీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా టీజేఎస్ పార్టీకి 12 స్థానాలు కోరినప్పటికీ, ఆరు స్థానాలపై ఇరు పార్టీల నేతలు చర్చించారు. జహీరాబాద్, సూర్యాపేట, ఎల్లారెడ్డి, ముథోల్, నర్సంపేట, కోరుట్ల సీట్లను కోరినట్టు తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో తమకు ప్రజలతో మమేకమైన తెలంగాణ ఉద్యమ నేపథ్యం ఉన్న బలమైన అభ్యర్థులున్నారని టీజేఎస్ నేతలు స్పష్టం చేశారు.

నేడు మరోసారి చర్చలు

టీజేఎస్ - కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో మంగళవారం మరో దఫా చర్చలు జరిగే అవకాశముందని తెలుస్తున్నది. టీజేఎస్ 24 గంటల్లో పొత్తు అంశం తేల్చాలని స్పష్టం చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీలో ఈ అంశం పూర్తి స్థాయిలో చర్చించి మరోసారి భేటీ కానున్నట్టు సమాచారం.

సీఎం కేసీఆర్ అహంకారి : జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ అహంకారానికి మారు పేరని కాంగ్రెస్ నాయకులు జూపల్లి కృష్ణారావు విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ అహంకారంతోనే సీఎం కేసీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయలేదని తెలిపారు. కేసీఆర్ లాగా ఎమ్మెల్యే కొనుగోలు మేనే జ్ మెంట్ తనకు తెలియదన్నారు. కేసీఆర్ మాటలతో మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు. హుజూరాబాద్‌లో ఒక వ్యక్తిని ఓడించడం కోసం రూ.2 వేల కోట్లతో దళిత బంధు ఇచ్చిన కేసీఆర్ రాష్ట్రమంతా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యలు ఆక్షేపణీయం : కోలేటి దామోదర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రం అభివృద్ధి చెందలేదంటూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ఆరోపణలు ఆక్షేపణీయమని తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ నేతలు రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి ఇక్కడి ప్రభుత్వంపై అవాకులు, చవాకులు పేలడం పరిపాటిగా మారిందని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించకపోగా విమర్శించటమేంటని ప్రశ్నించారు.

అవినీతి చర్యలను గట్టిగా ఎదుర్కోవాలి

విషయ పరిజ్ఞాన నిపుణులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఓటర్లకు లంచం ఇవ్వడం, ఎన్నికల వ్యవస్థను కలుషితం చేసే ఇతరత్రా అవినీతి చర్యలను గట్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ఎన్నికల సంఘానికి చెందిన విషయ పరిజ్ఞాన నిపుణులు సహాయ వ్యయ పరిశీలకులకు స్పష్టం చేసారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఈఓ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా శిబిరానికి 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల వ్యయ నియంత్రణ లక్ష్యాన్ని వివరిస్తూ "ఎన్నికల వ్యయాన్ని స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చు. ఎన్నికల వ్యయంలో మొదటి రకం చట్టపరమైన ఖర్చు. దీనిలో ప్రచారానికి సంబంధించిన ఖర్చులు, బహిరంగ సభలు, బహిరంగ ర్యాలీల పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, ప్రింట్ లేదా ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనల వంటివి ఉంటాయి. ఎన్నికల వ్యయంలో రెండోరకం ఖర్చు... డబ్బు, మద్యం పంపిణీ లేదా ఓటర్లను ప్రభావితం చేయాలనే ఉద్దేశ్యంతో పంపిణీ చేసే ఖర్చు.. ఇది "లంచం" పరిధిలోకి వస్తుంది, ఇది నేరం. అటువంటి వస్తువులపై ఖర్చు చేయడం చట్టవిరుద్ధం."..అని వారు తెలియ చేసారు



"ఇటీవలి కాలంలో తెర పైకి వస్తున్న మరో రకమైన ఖర్చు ప్రత్యామ్నాయ (పరోక్ష) మార్గంలో ప్రకటనలు, చెల్లింపు వార్తలు, సోషల్ మీడియావంటి వాటిపై ఉంది. సోషల్ మీడియా ద్వారా ప్రచారానికి పెట్టే ఖర్చును అభ్యర్థులు సాధారణంగా బహిరంగపర్చరు.

అటువంటి వ్యయాన్ని కూడా పసిగట్టడానికి వ్యవస్థలు పటిష్టంగా ఉండాలి. దానిని ఎన్నికల ఖర్చుల కింద చేర్చడమే కాకుండా, నిబంధనల ప్రకారం తప్పు చేసిన వారిపై ఫిర్యాదులు చేయడంతో పాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది" అని వారు వివరించారు.

పోటీ చేసే అభ్యర్థిపై అనర్హత వేటు..

" ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 78 ప్రకారం, ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుల నివేదికను ఎన్నికల తుది ఫలితాలు ప్రకటించిన 30 రోజుల్లోపు జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలి. సహేతుకమైన కారణాలు లేకుండా, ఎన్నికల ఖర్చు వివరాలను సంపూర్ణంగా గడువులోగా అందచేయ కపోతే... ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 10ఎ ప్రకారం ఎన్నికల సంఘం ఆ అభ్యర్థిని అనర్హులుగా ప్రకటించే అవకాశముంది" అని వారు హెచ్చరించారు. ఈ శిక్షణా శిబిరంలో డిప్యూటీ సీఇవో అబ్దుల్ హమీద్, భువనగిరి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) తదితరులు పాల్గొన్నారు.

రూ.1,09,11,15,917 విలువ కలిగినవి స్వాధీనం

ఎంసీసీ, లా అండ్ ఆర్డర్ కింద అక్టోబర్ 9 నుంచి సోమవారం ఉదయం 9 గంటలకు స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, మత్తు పదార్థాలు, బంగారం, వెండితో చేసిన అభరణాలు, ఇతర వస్తువుల రూపంలో రూ.1,09,11,15,917 విలువైనవి స్వాధీనం చేసుకున్నట్టు రాష్ట ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

జేబీఎస్ మీదుగా బెజవాడకు బస్సులు

- టీఎస్ ఆర్టీసీ నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) మీదుగా విజయవాడకు బస్సులను నడపాలని టీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. బీహెచ్‌ఈఎల్/మియాపూర్ నుంచి బయలుదేరే 24 సర్వీసులను ఎంజీబీఎస్ నుంచి కాకుండా జేబీఎస్ మీదుగా నడపనుంది. ఆయా సర్వీసులు కేపీహెచ్ బీ కాలనీ, బాలానగర్, బోయిన్ పల్లి, జేబీఎస్, సంగీత్ (పుష్పక్ పాయింట్), తార్నాక (పుష్పక్ పాయింట్), హబ్సిగూడ (పుష్పక్ పాయింట్), ఉప్పల్ (పుష్పక్ పాయింట్), ఎల్బీనగర్ మీదుగా విజయవాడకు వెళతాయి. ఈనెల 18 నుంచే ఈ 24 సర్వీసులు ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. జేబీఎస్ మీదుగా వెళ్లే బస్సుల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఎంజీబీఎస్ నుంచి నడిచే సర్వీసుల మాదిరిగానే చార్జీలుంటాయి. ఈ సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం్ ం఑ఙశీఅ-శ్రీఱఅవ.ఱఅ ను సంప్రదించాలని ఆర్టీసీ అధికారులు సూచించ ారు.

ప్రస్తుతం బీహెచ్‌ఈఎల్/మియాపూర్ నుంచి వచ్చే బస్సులు ఎంజీబీఎస్ మీదుగా విజయవాడకు వెళుతున్నాయి. దీంతో జేబీఎస్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికులు ఎంజీబీఎస్‌కు రావాల్సి వచ్చేది. ఈ విషయాన్ని కొందరు ప్రయాణికులు ఆర్టీసీ యాజమాన్యం దష్టికి తీసుకుపోయారు. జేబీఎస్ మీదుగా విజయవాడకు బస్సులను నడపాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తుల మేరకు మొదటగా 24 సర్వీసులను జేబీఎస్ మీదుగా విజయవాడకు నడపాలని సంస్థ నిర్ణయించింది. బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, జేబీఎస్, తార్నాక, హబ్సిగుడ, ఉప్పల్ ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరమైన ఈ బస్సులను వినియోగించుకోవాలని ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది. .

తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నాయకులు టీపీసీసీ చీఫ్ ఎ.రేవంత్ రెడ్డిని సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమానికి సంబంధించి తొమ్మిది ప్రధాన అంశాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి తగు పరిశీలనకు మేనిఫెస్టో పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో వేదిక అధ్యక్షులు బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్ రావు, జె. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సాధిక్, సహాయ కార్యదర్శి మధు తదితరులున్నారు.

ప్రవలికది ప్రభుత్వ హత్యే : కన్నయ్య కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రవలికది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నయ్య కుమార్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంటే ఆమె క్యారెక్టర్‌ను చులకన చేసి మాట్లాడి బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. మోడీ హయాంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయని విమర్శించారు.

రజాకార్ సినిమా టీజర్‌ను నిలిపేయాలి

- ఎన్నికల కమిషన్‌కు రావి ప్రతిభారెడ్డి వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజకీయ లబ్ది కోసం నిర్మించిన "రజాకార్" సినిమా టీజర్ నిలిపేయాలని రావి నారాయణ రెడ్డి జాతీయ ఫౌండేషన్ సభ్యులు రావి ప్రతిభారెడ్డి ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 'రజాకార్' సినిమాలో మతపరమైన అంశాలను పొందుపర్చారని పేర్కొన్నారు.

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(ఇంతకుముందు ఒ.ఎఐఎస్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్) (ఒరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నెం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి (ఈస్ట్), ముంబయి-400 059
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937
ORIX

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో విఫలం అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఎగా వర్గీకరించబడినవి. **ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** వారికి బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదీల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం	నోటీసు తేది	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు
1	LN0000000014939 LN0000000019260 LN0000000009201	ఎస్ఎంఇ సెక్యూర్డ్ లోన్	1. ఎస్ జైహింద్ రావు 2. నీరుడి లక్ష్మి 3. నీరుడి కిరణ్ కుమార్ 4. జై భవాని ట్రేడర్స్ 5.ఎన్.జైహింద్ రావు	INR 2,35,25,902.16/-	14.10.2023	**ఆస్తి-1:** ఆస్తికి సంబంధించి ఇంటి నెం.5-17/1, విస్తీర్ణం 7919.12చ.అ. (కార్పెట్ ఏరియా), & 9899 చ.అ.(నిర్మిత విస్తీర్ణం), రైదుర్గ్ నవ్‌ఖల్సా గ్రామం, శేరిలింగంపల్లి మండలం& మున్సిపాలిటీ, హైదరాబాద్ మరియు హద్దులు: **ఉత్తరం:** షర్ఫుద్దీన్ యొక్క నివాసం, **తూర్పు:** ఇంటి నెం.5-17& పొరుగువారు, **పడమర:** పెంటయ్య యొక్క నివాసం& ఇతరులు, **దక్షిణం:** రోడ్డు. **ఆస్తి-2:** ఆస్తికి సంబంధించి ఇంటి నెం.5-17/1, విస్తీర్ణం 756.61చ.గ.,రైదుర్గ్ నవ్‌ఖల్సా గ్రామం, శేరిలింగంపల్లి మండలం& మున్సిపాలిటీ, హైదరాబాద్ మరియు హద్దులు: **ఉత్తరం:** షర్ఫుద్దీన్ యొక్క నివాసం, **తూర్పు:** విక్రేత యొక్క నివాసం ఇంటి నెం.5-17& పొరుగువారి యొక్క నివాసం, **పడమర:** కుమారి పెంటయ్య యొక్క నివాసం, **దక్షిణం:** రోడ్డు.

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా,ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొదలగు వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు **ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** వారి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

తేది:14-10-2023
ప్రదేశం: హైదరాబాద్
సం/-
అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

BAMBINO AGRO INDUSTRIES LIMITED
CIN: L15440TG1983PLC004363
Registered Office: 4E, Surya Towers, S.P. Road, Secunderabad - 500 003
Ph No: 040-44363322, Email Id: cs@bambinoagro.com, Website: www.bambinoagro.com

ISSUE OF DUPLICATE SHARE CERTIFICATE IN LIEU OF THE ORIGINAL SHARE CERTIFICATE LOST/MISPLACED

COMPANY NOTICE

NOTICE is hereby given that, the following share certificates issued by the Company have been reported lost/misplaced and the registered shareholder thereof have applied to the Company for the issue of duplicate share certificates:

Folio No	Shareholder's Name	Distinctive Nos.	Certificate No.	No. of equity shares held	Remarks
BAL008860	Dundigalla Srinivas Rao/ Dundigalla Shylaja	5261276-5262941	41066-41085	1666	Face value is Rs. 10/-

The public is hereby warned against purchasing or dealing with these shares in any way. Any person who has/have any claim regarding these shares, should lodge such claim with the Company within 15 days from the date of publication of this notice, failing which, the Company will proceed to issue duplicate share certificate(s), to the registered shareholder/s of the Company.

For Bambino Agro Industries Ltd
Sd/-
(Ruchita Vij)
Company Secretary & Compliance Officer
Place: Secunderabad
Date: 16th October 2023

ఫామ్ నెం. ఐఎన్‌సి-26

రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, (కేంద్ర ప్రభుత్వం) ఎదుట,
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ సెక్షన్ (6) విషయంలో
మరియు
నెక్స్‌జెన్ నర్సరీస్ ప్రయివేట్ లిమిటెడ్ విషయంలో, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 402, మాక్స్ ఛాంబర్స్, పాటిగడ్డ రోడ్డు, బేగంపేట్ ఎస్.ఎ, హైదరాబాద్-500003, తెలంగాణ, సిఐఎన్: యు15549టిజి2019పిటిసి137157.
....పిటిషనర్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 12 మరియు 13 మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం కంపెనీ వారు కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ,, తెలంగాణ వారికి దరఖాస్తు చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో పిటిషనర్ కంపెనీ మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం **12, అగస్టు,2023, శనివారం** జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించిన ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని **"తెలంగాణ రాష్ట్రం"** నుంచి " **రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ జ్యూరిస్డిక్షన్ పరిధిలో మహారాష్ట్ర రాష్ట్రానికి**" మార్చాలని తీర్మానించింది.

మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన పట్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్టయితే **ఎంసిఏ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో** సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ అమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, 3వ ఫ్లోర్, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 14 (పద్నాలుగు) రోజుల్లోపు ఆసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయొచ్చు. దీనితో పాటు అప్లికంట్ కాపీని జతచేసి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.

రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 402, మాక్స్ ఛాంబర్స్, పాటిగడ్డ రోడ్డు, బేగంపేట్ ఎస్.ఎ, హైదరాబాద్-500003, తెలంగాణ.

నెక్స్‌జెన్ నర్సరీస్ ప్రయివేట్ లిమిటెడ్ కొరకు
సం/-
విలాస్ విష్ణు షిండే
(డైరెక్టర్)
డిఐఎన్: 02771771
తేది:అక్టోబర్ 17, 2023
ప్రదేశం: హైదరాబాద్

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 18003000 8425
Email ID: loanfirst@homefirstindia.com
homefirst We'll take you home

స్వాధీనతా ప్రకటన
నిర్దేశం : ద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 సబ్‌రూల్(1) ప్రకారం స్వాధీనతా ప్రకటన

ఇందుమూలంగా హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని వారిని కోరుతూ దిగువపేర్కొన్న సంతకందారు రుణగ్రహీత/ హామీదారులకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. దిగువ పేర్కొన్న మీరు/ రుణగ్రహీతలంతా బ్యాంకుకు బకాయి ఉన్న మొత్తాన్ని నిర్దిష్ట కాలపరిమితిలో తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా తమరికి/ రుణగ్రహీతలందరికీ మరియు సమస్త ప్రజానీకానికి ఈనోటీసు ద్వారా తెలియజేయడమేమనగా హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారు SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్(4)తో పాటు చదవదగిన నిబంధనలను ఉపయోగించుకొని దిగువ పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

క్ర. సం	రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తనఖాపెట్టిన ఆస్తికి సంబంధించిన వివరాలు	డిమాండ్ నోటీస్ తేది సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు	డిమాండ్ నోటీసు నాటికి బకాయి ఉన్న మొత్తం (రూపాయల్లో)	స్వాధీనతా తేది
1.	కోరపోల్ రమేష్ గౌడ్, కోరపోల్ లావణ్య, బందారు అజయ్	ఫ్లాట్ నెం.408, అంజనీ రెసిడెన్సీ, పూర్వయిన ఫ్లాట్ యొక్క నెం.408, అంజనీ రెసిడెన్సీ, మూడో అంతస్తు, ఓపెన్ ప్లాట్లపై నిర్మితమైన నిర్మాణం, ఓపెన్ ప్లాట్ నెంబర్లు 35, 36, 48, 49, సర్వే నెంబర్లు 220/ఎఎ, పోతిరెడ్డిపల్లి గ్రామం, సంగారెడ్డి మండలం, సంగారెడ్డి, తెలంగాణ-502001.	06-02-2023	13,03,496	14-10-2023

రుణగ్రహీత బకాయి చెల్లించడంలో విఫలమైన కారణంగా రుణగ్రహీత/హామీదారుకు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(4) మరియు రూల్8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని తనఖా పెట్టిన పైన పేర్కొన్న ఆస్తిని దిగువ పేర్కొన్న సంతకందారు స్వాధీనం చేసుకోవడం జరిగింది.
ఇందుమూలంగా **రుణగ్రహీతలు/ హామీదారులు** మరియు **సాధారణ ప్రజానీకానికి** హెచ్చరించడమేమనగా పైన పేర్కొన్న ఆస్తి/ సెక్యూర్డ్ అస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. రుణగ్రహీల వద్ద నుంచి భవిష్య వడ్డీ సహా మొత్తాన్ని రాబట్టే అధికారం హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు ఉన్నది.ఏదేని లావాదేవీలను జరపదలచిన వారు హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా వారికి బాకీ మొత్తం మరియు దానిపై భవిష్య వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.
రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్(8)లోని నిబంధలకు అనుగుణంగా సెక్యూర్డ్ ఆస్తిని తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును.

తేది:17-10-2023, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:6వ అంతస్తు (లెవల్2), భవనం నెం.క్యూ2, అరంగ క్యూ పార్క్, జన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడు, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

స్వాధీనతా ప్రకటన

ఎవైతే, దిగువ పేర్కొన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది, దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్‌గా తెలిసినది మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మారింది, దీని యొక్క వ్యవస్థాపన సర్టిఫికెట్ తేది:13-11-2022) కంపెనీల చట్టం,1956లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీగా దీని యొక్క వ్యవస్థాపన జరిగింది మరియు కార్పొరేట్ బాడీగా రిజిస్టర్ చేయబడింది, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు దీని యొక్క అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:6వ అంతస్తు (లెవల్2), భవనం నెం.క్యూ2, అరంగ క్యూ పార్క్, జన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవీ ముంబయి-400710 యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని (సదరు యాక్ట్) మరియు సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ దిగువ సూచించిన టేబుల్‌లో రుణగ్రహీతలు బకాయిలు చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసులు పంపడం జరిగింది.
రుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన ఆస్తిని పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4)ప్రకారం మరియు దీనితో పాటు చదవదగిన సంబంధిత రూల్స్‌లోని రూల్8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **11,అక్టోబర్, 2023** తేదీన తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం
1) **సయ్యద్ అక్రం, తండ్రి: సయ్యద్ ఇబ్రహీం,** వయస్సు: 37ఏండ్లు, వృత్తి: వ్యాపారం, కార్యాలయం: ఇంటి నెం.2-3-509/510, అంబర్‌పేట్, ఫంక్షన్ పక్కన, హైదరాబాద్, నివాసం: ఇంటి నెం.9-4-86/52, సాలార్జంగ్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం, హైదరాబాద్-500008. ఫోన్: 9705507864. 2) **సయ్యద్ ఇబ్రహీం, తండ్రి సయ్యద్ లతీఫ్,** వయస్సు: 63ఏండ్లు, నివాసం: ఇంటి నెం.9-4-86/52, సాలార్జంగ్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం, హైదరాబాద్-500008. (ఆస్తి యజమాని) 3) **ఫహీమా బాను, భర్త: యాకుబ్ బుకారీ,** వయస్సు: 60ఏండ్లు, నివాసం: ఇంటి నెం.14-5-38, బేగం బజార్, హైదరాబాద్-500012. 4) **ఎండి అబ్దుల్ బషీర్, తండ్రి: అబ్దుల్ దబీర్,** వయస్సు: మేజర్, నివాసం: ఇంటి నెం.9-4-131/47, అక్బర్‌బాగ్, టోలిచౌకి, హైదరాబాద్-500008.	రూ.5,02,59,612/- (రూపాయలు ఐదు కోట్ల రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల పన్నెండు మాత్రమే)

ఎంఐవైపిఆర్‌టిఎఫ్1212310002-స్థిరాస్తి యొక్క వివరణ - ఆస్తి యొక్క హక్కుదారు పేరు: సయ్యద్ ఇబ్రహీం, తండ్రి: సయ్యద్ లతీఫ్, తనఖాపెట్టిన డీడ్ తేది:31-12-2012, దీని యొక్క రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.5225/2012, సబ్-రిజిస్ట్రార్ గోల్కొండ ఫైల్‌పై ఉన్నది.
ఆస్తికి సంబంధించి నెం.9-4-86/52, ప్లాట్ నెం.52, విస్తీర్ణం 267చ.గ. సర్వే నెం.141, 142 మరియు 143, సాలార్జంగ్ కాలనీ, టోలిచౌకి, హైదరాబాద్, ఎస్ఆర్‌ఓ పరిధి, హైదరాబాద్ మరియు హద్దులు: **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** పొరుగువారి ఆస్తి, **పడమర:** రోడ్డు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తిని ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. సదరు స్థిరాస్తికి సంబంధించి రుణగ్రహీతలు లేదా ఇతర వ్యక్తులు ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. అదేవిధంగా సదరు ఆస్తులను విక్రయించడం, ఇతరుల పేరిట బదలాయించడం,లీజుకు ఇవ్వడం లేదా మరేఇతర మార్గాల ద్వారా పైన పేర్కొన్న మరియు నోటీసులో పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించాల్సి వచ్చినా కచ్చితంగా ఎస్ఎఫ్ఎల్ నుంచి కచ్చితంగా లిఖితపూర్వకంగా అనుమతి పొందాలని తెలియజేయడమైనది.

తేది:11, అక్టోబర్,2023
ప్రదేశం: టోలిచౌకి
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:6వ అంతస్తు (లెవల్2), భవనం నెం.క్యూ2, అరంగ క్యూ పార్క్, జన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడు, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

స్వాధీనతా ప్రకటన

ఎవైతే, దిగువ పేర్కొన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ... [illegible]

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం
[illegible]	రూ.84,01,983/- [illegible]

[illegible]

తేది:11, అక్టోబర్,2023
ప్రదేశం: నారాయణ[illegible]
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:6వ అంతస్తు (లెవల్2), భవనం నెం.క్యూ2, అరంగ క్యూ పార్క్, జన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడు, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

స్వాధీనతా ప్రకటన

[illegible]

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం
[illegible]	రూ.49,39,810/- [illegible]

[illegible]

తేది:12, అక్టోబర్,2023
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...


ఐద్వా ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య పార్కు వద్ద బతుకమ్మ వేడుకలు...


టీపీఎస్‌కే ఆధ్వర్యంలో...


అంబర్‌పేట్‌లో దర్భా ఆడుతూ....

కార్మికుల బాగోగులపై మ్యానిఫెస్టోల్లో చేర్చాల్సిందే

రూ.26వేల కనీసవేతనం అమలుపై స్పష్టతనివ్వాలి

- సంఘటిత, అసంఘటిత సమస్యల పరిష్కారంపై హామీనివ్వాలి
- 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల సవరణపై స్పందించాలి
- సీఐటీయూ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఉద్యోగ, కార్మిక సంఘాల నేతల డిమాండ్
- వర్కర్స్ మ్యానిఫెస్టో విడుదల.. 18న ఆయా పార్టీలకు అందజేత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర జనాభాలో 30 శాతానికిపైగా ఉన్న కార్మికులకు రూ.26 కనీస వేతనం అమలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్, సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల మిగతా సమస్యల పరిష్కారంపై ఆయా పార్టీలు తమ మ్యానిఫెస్టోల్లో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. తమ మ్యానిఫెస్టోల్లో కార్మికుల బాగోగులు, మెరుగైన జీవనం కోసం తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే విషయాన్ని అన్ని పార్టీలూ ప్రకటించేలా ఒత్తిడి తెస్తామన్నారు. ఈనెల 18 నుంచి ఆయా పార్టీల మ్యానిఫెస్టో రూపకల్పన కమిటీలకు తాము రూపొందించిన వర్కర్స్ మ్యానిఫెస్టో అందజేస్తామని వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించి వర్కర్స్ మ్యానిఫెస్టో రూపొందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ జీఓలను సవరించడం, విడుదలైన 5 జీఓలకు గెజిట్ జారీ చేయడం, కనీస వేతనం రూ.26 వేలు అమలు ఎప్పటిలోగా చేస్తామనే దాన్ని పార్టీలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి వివిధ శాఖలు, సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్‌పైనా స్పష్టతివ్వాలన్నారు. సమాన పనికి - సమాన వేతనం అమలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గడువులోపు పీఆర్సీని 30 శాతంగా ఫైనలైజ్ చేయడం, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా ఐఆర్ ఇవ్వడం అంశాలను పొందుపర్చాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి సామాజిక భద్రత చట్టాలను అమలు చేసేలా నిర్ణయం ప్రకటించాలన్నారు. స్థానిక సంస్థల్లో పనిచేసే గ్రామ పంచాయితీ, మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడం, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర శాసనం చేయడం, వారికి పెన్షన్ నెలకు రూ.7 వేలు చెల్లించడం, మందుల ధరలు తగ్గించడం, మందులు, మందుల తయారీ పరికరాలపై జీఎస్టీ ఎత్తివేయడం, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, బీడీ పరిశ్రమకు నష్టదాయకమైన కోప్టా చట్టాన్ని రద్దు చేయడం వంటి అంశాలపై అన్ని పార్టీలూ తమ వైఖరేంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

మూసేసిన పరిశ్రమలను తెరిపించడం, సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించడం, సింగరేణి లాభాల్లో పర్మినెంట్ ఉద్యోగులకు వాటాగా బోనస్ చెల్లిస్తున్నట్లుగానే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటాను చెల్లించడంతో పాటు మరికొన్ని అంశాలను వర్కర్స్ మ్యానిఫెస్టోలో చేర్చామనీ, వీటిన్నింటికీ అన్ని పార్టీలూ తమ మ్యానిఫెస్టోల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్డీ. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రెబ్బా రామారావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌కే. బోస్, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరుణ, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయకుమార్ యాదవ్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె. వెంకటేష్, బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వంగూరు రాములు, బీడీఎల్ ఎంప్లాయీస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ టి. సత్తయ్య, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు జీఆర్.రెడ్డి, హెచ్ఆర్‌జీబిఇఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. సుబ్బారావు, టీఎంఎస్ఆర్‌యు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. భానుకిరణ్, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. శ్రీకాంత్, సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కవిత, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు అనురాధ, శివబాబు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ఎస్ఆర్ఏ ప్రసాద్, రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎం. చంద్రమోహన్, హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రావణ్‌కుమార్, మీనా తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగించాలి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ)కి దరఖాస్తు చేసే గడువును వారం రోజులు పొడిగించాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సవరణకు అవకాశం కల్పించాలని విద్యాశాఖను కోరారు. ఈనెల 20 వరకు పరీక్ష ఫీజు, 21 వరకు దరఖాస్తు సమర్పణకు గడువుందని తెలిపారు. సాంకేతికపరమైన సమస్యలు రావడం, ఇతర తప్పులతో అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. డీఎస్సీ వెబ్‌సైట్ సర్వర్ డౌన్ కావడం వల్ల ఇప్పటి వరకు లక్ష మంది అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయలేదని వివరించారు. మరో లక్ష మందికిపై అభ్యర్థులు దరఖాస్తు చేయాల్సి ఉందని తెలిపారు. అందుకే దరఖాస్తు గడువును పెంచడంతోపాటు సవరణకు అవకాశం కల్పించాలని కోరారు. రాతపరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వచ్చేనెల 20 నుంచి 30 వరకు నిర్వహించాలనుకున్న డీఎస్సీ రాతపరీక్షలను విద్యాశాఖ వాయిదా వేసిన విషయం తెలిసిందే. 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గతనెల ఎనిమిదో తేదీన నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

నూతన అధ్యాపకులకు మే వేతనాలు చెల్లించాలి

- ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శికి టీజీజేఎల్ఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని 'ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న నూతన అధ్యాపకులకు పెండింగ్‌లో ఉన్న మే వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ (టీజీజేఎల్ఏ-475) డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శికి ఆన్‌లైన్ ద్వారా వినతి పత్రాన్ని ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ సోమవారం పంపించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను మేలో క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. ఈ క్రమబద్ధీకరణ జరిగిన నూతన అధ్యాపకులకు ఆ నెల వేతనాలు ఇంతవరకు అందలేదని వివరించారు. సుమారు రెండు వేల మందికి పైగా టోకెన్ నెంబర్లు వచ్చి ఈ-కుబేర్‌లో పెండింగ్ చూపిస్తున్నాయని తెలిపారు. ఆర్థిక శాఖ కార్యదర్శి వెంటనే జోక్యం చేసుకుని ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న నూతన అధ్యాపకుల మే వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే సత్యవతి మృతి


(ఫైల్)

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు కుంజా సత్యవతి ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో భద్రాచలంలోని ఆమె నివాసంలో తీవ్రమైన ఛాతి నొప్పి రావడంతో హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. కుంజా సత్యవతి 2009లో కాంగ్రెస్ పార్టీ భద్రాచలం అభ్యర్థిగా గెలుపొందారు. సీపీఐ(ఎం)లో ప్రారంభమైన ఆమె రాజకీయ ప్రస్థానంలో పార్టీ తరఫున వైస్ ఎంపీపీగా పనిచేశారు. 2009లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆకర్షలో సీపీఐ(ఎం) పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. 2009లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమె ఓటమిపాలయ్యారు. మారిన రాజకీయ సమీకరణలో 2018లో బీజేపీ తరఫున పోటీ చేసి మరోసారి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, భద్రాచలం నియోజవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కుంజీ సత్యవతి సొంత ఊరు వీఆర్‌పురం మండలం ఒడ్డుగూడెం గ్రామం. సత్యవతి మృతదేహానికి సీపీఐ(ఎం) నాయకులు, స్థానిక శాసన సభ్యులు పోదెం వీరయ్య, ప్రముఖులు నివాళి అర్పించారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తికి.. 20 ఏండ్లు జైలు శిక్ష

నవతెలంగాణ-గణపురం

బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తికి 20 ఏండ్లు జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ పోక్సో స్పెషల్ జడ్జి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు సోమవారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన యువకుడు కీర్తి నరేష్, మండలంలోని మరో గ్రామానికి చెందిన బాలికపై 1-9-2022న లైంగికదాడి, అసభ్యకరంగా ప్రవర్తిస్తూ సెల్ఫీ ఫొటోలు దిగి, బ్లాక్ మెయిల్ చేసి, చాటింగ్ చేయాలని వేధించాడు. లేదంటే ఫొటోలను యూట్యూబ్, వాట్సాప్‌లో పెడతానని భయభ్రాంతులకు గురి చేసి బాలికను శరీరకంగా హింసించాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ అభినవ్ కేసు నమోదు చేసి నరేష్‌ను రిమాండ్‌కు తరలించారు. అనంతరం అప్పటి చిట్యాల సీఐ పులి వెంకట్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి కోర్టులో ఆధారాలు సమర్పించారు. ఈ కేసులో వాదనలు విన్న పోక్సో స్పెషల్ జడ్జి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు తీర్పు వెలువరించారు. వాదనలు వినిపించిన పీపీ విష్ణువర్ధన్ రావు, సాక్షులను బ్రీఫ్ చేసిన చిట్యాల సీఐ వేణు చందర్, గణపురం ఎస్ఐ సాంబమూర్తి, సాక్షులను కోర్టులో హాజరు పరిచిన కోర్టు కానిస్టేబుల్ శ్వేతను జిల్లా ఎస్పీ కిరణ్ కారే అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడితే చట్టపరంగా శిక్ష తప్పదని హెచ్చరించారు.


రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక రింగు రోడ్డు పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మంత్రి గంగుల కమలాకర్ కాన్వాయ్‌ను తనిఖీ చేస్తున్న పోలీసులు



పవిత్రంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- ఇప్పుడు మాకోసం పనిచేయండి.. ఐదేండ్లు మీకోసం చేస్తాం : కార్యకర్తలతో మంత్రి కేటీఆర్
- సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

భగవద్గీత, బైబిల్, కురాన్‌లాగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పవిత్రంగా ఉందని పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు. సిరిసిల్లలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని సోమవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 90 నుంచి 95 సీట్లు గెలిస్తేనే మనకు ముఖం తెలివి ఉంటుందని, ఈ 45 రోజులు ప్రతి ఒక్క కార్యకర్త మాకోసం పనిచేయాలని, ఆ తర్వాత ఐదేండ్లు మీకోసం పనిచేస్తామని అన్నారు.

కలెక్టరేట్‌లోని ప్రజావాణిలాగా పార్టీ జిల్లా కార్యాలయంలోనూ ప్రతివారం దరఖాస్తులు తీసుకొని సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ భవనంలోనే మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ భవన్ ఏర్పాటు చేస్తామని, వ్యక్తులు శాశ్వతం కాదని వ్యవస్థ శాశ్వతం కావాలన్నారు. నాయకులు ఒకరికొకరు పంతాలకు వెళ్లకుండా పార్టీ గెలుపు కోసం పని చేయాలని కోరారు.

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతున్న తీరు చాలా విడ్డూరంగా ఉందని, కాంగ్రెస్ పథకాలను తాము కాపీ కొట్టామనడం సిగ్గుచేటన్నారు. ఎవరి పథకాలను ఎవరు కాపీ కొట్టారో ప్రజలకు తెలుసన్నారు. సీఎం కేసీఆర్ పథకాలను దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే కాపీ కొట్టారన్నారు. కేసీఆర్ ఏది చెప్పినా అది ఎంత కష్టమైనా చేసి చూపిస్తారన్నారు.

ఢీకొట్టేవారికే..

రెండవ విడత అభ్యర్థుల జాబితాపై కాంగ్రెస్ కసరత్తు

- అధికార పార్టీ అభ్యర్థికి ధీటైన వ్యక్తుల కోసం వేట
- ఉమ్మడి రంగారెడ్డిపై పట్టు సాధించేందుకు వ్యూహం
- అయోమయంలో ఆశావహులు

నవతెలంగాణ రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఈ ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తున్న కాంగ్రెస్ గెలుపు గుర్రాలనే బరిలోకి దింపుతోంది. అధికార పార్టీ అభ్యర్థులను ఢీకొట్టే వారికే టికెట్లు ఇవ్వాలని భావిస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో మొదటి విడతలో ఆరు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మిగిలిన ఆరు స్థానాలకు ఖరారు చేయాల్సి ఉంది. అయితే ఈ స్థానాల్లో అధికార పార్టీ నుంచి బలమైన అభ్యర్థులున్నారు. దాంతో వీరిని ఎదిరించే వారికే టికెట్ కేటాయించేందుకు అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఆయా నియోజకవర్గాల్లో ఆశావహులు మూడు నుంచి నలుగురు ఉండటంతో జల్లెడ పడుతోంది. వివిధ కోణాల్లో సర్వేలు నిర్వహిస్తోంది. ఈ సర్వేల ఆధారంగా అభ్యర్థుల బలబలాలు గుర్తించి టికెట్ కేటాయించనుంది. అయితే తమ అభ్యర్థులు బలహీనంగా ఉంటే ఇతర పార్టీల్లో బలమైన వీరిని పార్టీలోకి తీసుకొచ్చి వారికి టికెట్ కేటాయించాలని పార్టీ భావిస్తున్నట్టు సమాచారం.



తీసుకున్న వైఖరిని వివిధ కోణాల నుండి పరిశీలించాల్సిన అవసరం ఉంది. దేశంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయన్న విషయం సుస్పష్టం. పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య ఘర్షణలు ప్రారంభం కాగానే హిందుత్వ వాదులు పెద్ద సంఖ్యలో ఇజ్రాయిల్‌కు మద్దతుగా సామాజిక మాధ్యమాలలో సందేశాలు పెట్టారు. పనిలో పనిగా అనేక ఆంగ్ల, హిందీ వార్తా ఛానల్స్ అత్యుత్సాహంతో యుద్ధ వార్తల సేకరణ కోసం తమ పాత్రికేయులను ఇజ్రాయిల్‌కు పంపా యి. సామాజిక మాధ్యమాలలో వచ్చే కథనాలు సరే సరి. ప్రధాన స్రవంతి మీడియా కూడా పనిగట్టుకొని ఇజ్రాయిల్‌కు మద్దతుగా ప్రచారం సాగిస్తోంది. మణిపూర్ మారణహోమం మాత్రం ఈ మీడియాకు పట్టడం లేదు. పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణలకే భారతీయ ఛానల్స్ ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయమే మంటే ఈ మీడియా సంస్థలన్నీ మోడీ, బీజేపీలకు వంత పాడుతున్నాయి. కేంద్రం తీసుకున్న వైఖరి సరైనదేనంటూ కితాబు ఇస్తున్నాయి.

మారిన విదేశాంగ విధానం

పాలస్తీనా విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిలో మోడీ ప్రభుత్వం మార్పు తీసుకొచ్చింది. 1930లలో ఘర్షణలు ప్రారంభమై నప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలస్తీనా వాదనలను సమర్థించింది. తద్వారా మన దేశంలో నివసిస్తున్న ముస్లింల మనోభావాలను గౌరవించింది. 1980లలో రాజీవ్ గాంధీ ప్రధాని అయిన తర్వాత ఇజ్రాయిల్‌తో ఆయన బలమైన సంబంధాలు నెలకొల్పారు. అయినప్పటికీ పాలస్తీనా ఏర్పాటుపై భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు. మోడీ ప్రధాని అయిన తర్వాత పాలస్తీనాలో పర్యటించారు కూడా. అయితే ముస్లింల మనోభావాలను ఆయన ఎన్నడూ గౌరవించిన పాపాన పోలేదు. బీజేపీకి కావాలంటే హిందువుల ఓట్లు ముస్లిం వ్యతిరేకతే ఆధారం అని ఆయనకు తెలుసు. కాబట్టి ఇజ్రాయిల్‌కు బాసటగా నిలుస్తున్నారు.

ఓటర్లపై ప్రభావం ఉంటుందా?

ప్రజల మద్దతు పొందడంలో సైద్ధాంతిక పోరు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇజ్రాయిల్- పాలస్తీనా ఘర్షణలు భారత ఓటర్లపై ప్రభావం చూపుతాయా లేదా అన్నది మాత్రం ఇంకా అస్పష్టంగానే ఉంది. సామాజిక మాధ్యమాలలో మాత్రం దీని ప్రభావం బలంగానే ఉండవచ్చు. ఏదేమైనా భారత ఓటర్లు విజ్ఞులు. ఏ పార్టీ విధానం ఏమిటో, రాజకీయ లబ్ది కోసం దేశ ప్రయోజనాలను ఎవరు తాకట్టు పెడతారో, ఎవరు దేశ ప్రయోజ నాలను పరిరక్షిస్తారో వారికి బాగా తెలుసు. చిల్లర, సంకుచిత రాజకీయాలను ఓటర్లు ఛీకొడతారన్న వాస్తవం గతంలో పలు సందర్భాలలో రుజువైంది.

హిందూత్వ ఎజెండాతో ముందుకు...

ఒక్క మాటలో చెప్పాలంటే పాలస్తీనా-ఇజ్రాయిల్ ఘర్షణలను బీజేపీ తనకు అనుకూలంగా మలచుకుంటోంది. శవాల మీద పేలాలు ఏరుకోవడం అంటే ఇదే. మొన్నటి వరకూ దేశంలో కులగణన ప్రధాన అంశంగా ముందుకు వచ్చింది. పశ్చిమాసియా పరిణామం పుణ్యమా అని అది ఇప్పుడు వెనక్కి వెళ్లిపోయింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఎక్కడో ఐదు వేల కిలోమీటర్ల దూరంలో జరుగుతున్న పాలస్తీనా, ఇజ్రాయిల్ ఘర్షణల పైనే చర్చ జరుగుతోంది. హిందూత్వ ఎజెండాను మరింత ముందుకు తీసి కెళ్లేందుకు, 'జాతీయ భద్రత' అనే పాచిక వేసేందుకు ఈ ఘర్షణలను బీజేపీ ఉపయోగించుకుంటోంది. ఉదాహరణకు హమాస్ దాడి ప్రారంభమైన మరు నాడే బీజేపీ ఓ ట్వీట్ చేసింది. యూపీఏ ప్రభుత్వ పాలనలో ఇస్లామిక్ ఉగ్రవాద దాడులు జరిగిన విషయాన్ని అందులో ప్రస్తావించింది. అప్పటి నుండీ బీజేపీ తన పాచికలు వేస్తూనే ఉంది. పాలస్తీనాకు మద్దతు తెలిపిన ఓ ముస్లిం మత గురువును ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. దానికి ముందే పాలస్తీనాకు మద్దతుగా ప్రదర్శన నిర్వహించినందుకు అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ విద్యార్థులపై కేసులు పెట్టారు. పాలస్తీనాకు మద్దతుగా నిలిచే వారిని విచారించి, కేసులు పెట్టాలని సాక్షాత్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పోలీసులకు హుకుం జారీ చేశారు.

ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు

- **వ్యవస్థాపక ప్రతిభ అభివృద్ధిలో ఐఐటీహెచ్ కీలకం**
- **దేశానికి యువ పారిశ్రామిక వేత్తలనందించాలి**
- **ఐఐటీ హైదరాబాద్‌లో ఇన్నోవేషన్ ప్రారంభించిన తమిళిసై సౌందరరాజన్**

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



దేశంలో ప్రపంచ స్థాయి ఆవిష్కరణలను ప్రొత్సహించడంలో ఐఐటీ హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లాలోని కంది మండలంలో ఉన్న ఐఐటీ హైదరాబాద్‌లో బీవీఆర్ మోహన్‌రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులు వినూత్నమైన, సాంతికేకతతో వారి ప్రతిభాపటవాలను చూపుతున్నారని కొనియాడారు. సాంతికేకంగా ఆకలితో ఉన్న యువకుల్ని ప్రోత్సహించడంలో బీవీఆర్ ఎస్‌సీఐఈఎన్‌టీ వంటి పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశంలోని విద్యార్థులు ఉద్యోగ ప్రదాతలుగా ఉండాలని కోరారు. దేశానికి యువ, వినూత్న ప్రతిభావంతులైన పారిశ్రామిక వేత్తలను రూపొందించ డానికి బీవీఆర్ మార్గం చూపుతుందన్నారు. ఎస్‌సీఐఈఎన్‌టీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ఆవిష్కరణలు కొత్తతరం వ్యవస్థాపక నాయకత్వం వహిస్తున్న యుగంలో మనమున్నామన్నారు. అనేక స్టార్టప్‌లు సాంకేతకతను సద్వినియోగం చేసుకుంటున్నాయన్నారు. దీని వల్ల వేలాది మందికి ఉపాధి ఏర్పడుతుందని తెలిపారు. బీవీఆర్ ఎస్‌సీఐఈఎన్‌టీ పాఠశాల, ఐఐటీహెచ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్‌తో పాటు బ్యాచిలర్స్, మాస్టర్స్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, పీహెచ్‌డీ ప్రొగ్రామ్స్, సర్టిఫికెట్ కోర్సులను ప్రోత్సహిస్తుందన్నారు. కొత్త వెంచర్ సృష్టి, వెంచన్ ఫైనాన్స్, మేధో సంపత్తి, చర్చల నైపుణ్యాలను సులభతరం చేస్తుందన్నారు. సవాళ్లను గుర్తించి పరిష్కారాలను రూపొందించే ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుందని చెప్పారు. ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ.. ఐఐటీహెచ్‌లో బీవీఆర్ ఫౌండేషన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దేశాన్ని మార్చడానికి, వేలాది మంది పారిశ్రామిక వేత్తలను సృష్టించే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ డాక్టర్ కృష్ణ ఎం. ఎల్ల, తదితరులు పాల్గొన్నారు.

లీ హెల్త్ నుంచి 'నేచురల్ కేర్'



హైదరాబాద్ : జుట్టు, చర్మం, గోర్ల సహజ పునరుజ్జీవనం కోసం హైదరా బాద్‌కు చెందిన ఫార్మా కంపెనీ లీ హెల్త్ డొమెయిన్ ప్రత్యేక ఉత్పాద నలను రూపొందించింది . నేచు రల్ కేర్ పేరుతో హెయిర్ ఆయిల ్, షాంపూ, సాఫ్ట్ జెల్ క్యాప్సూల్స్‌తో కూడిన కాంబో కిట్‌ను విడుదల చేసింది. మందార, ఉల్లి, కలబంద, భంగరాజ్, ఉసిరి వంటి సహజ సిద్ధ ఉత్పత్తుల మేళిమి కలయికతో 100శాతం హెర్బల్ హెయిర్ ఆయిల్ తయారైంది. నేచురల్ కేర్ కిట్ చుండ్రు, జుట్టు రాలడాన్ని నియంత్రించడానికి, కమిలిన చర్మాన్ని పున రుజ్జీవింప జేయడానికి, పెళు సైన గోళ్లను మెరుగుపరచడంలో సహాయ పడుతుందని లీ హెల్త్ డొమెయిన్ డైరెక్టర్ ఆళ్ల లీలా రాణి తెలిపారు. ఎటువంటి రసాయనాలు లేకుండా ఈ నేచురల్ కేర్ కాంబో ఉత్పత్తులను అభివృద్ధి చేశామని చెప్పారు.అన్ని వయసుల పురుషులు, స్త్రీలకు జుట్టు రాలడం, చర్మం కమి లిపోవడం, పెళుసుగా ఉండే గోర్ల యొక్క మూల కారణాలపై పని చేయడానికి ఇది సమగ్ర విధానమని వివరించారు.

ఉత్తరాఖండ్‌లో స్వల్ప భూకంపం

డెహ్రాడూన్ : ఉత్తరాది రాష్ట్రాలను గత కొన్ని రోజులుగా వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్‌లో భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. సోమవారం ఉదయం 9:11 గంటల ప్రాంతంలో భూమి స్వల్పంగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంప తీవ్రత 4.0గా నమోదైనట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. పితోర్‌గఢ్‌కు ఈశాన్యంగా 48 కి.మీ దూరంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్టు తెలిపింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కాగా, ఇటీవలే నేపాల్‌లో 6.2 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఉత్తరాది రాష్ట్రాల్లో వరుసగా భూప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, యూపీ సహా ఉత్తరాదిలోని పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం కూడా దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్ రీజియన్‌లో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భూకంప తీవ్రత రిక్టర్‌స్కేల్‌పై 3.1గా నమోదైంది.

53 మందితో డీఎస్‌పీ అభ్యర్థుల మొదటి జాబితా..

- ప్రకటించిన విశారదన్ మహారాజ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ధర్మ సమాజ్ పార్టీ 53 మందితో మొదటి జాబితాను సోమవారం హైదరాబాద్‌లోని బర్కత్‌పురా కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ విడుదల చేశారు. మొదటి జాబితాలోని అభ్యర్థులంతా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీవారేనని తెలిపారు. రెండో విడత జాబితాను 20న, మూడో విడత జాబితాను 26న ప్రకటిస్తామని తెలిపారు.

మైనింగ్ రంగంలో సవాళ్లను అధిగమించాలి

- ఎన్ఎండీసీ చైర్మెన్ అమితవ ముఖర్జీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో మైనింగ్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ఇంజనీర్లు అవకాశాలుగా మార్చుకోవాలనీ, దేశ జీడీపీ ఎదుగుదలకు సహకరించాలని ఎన్ఎండీసీ చైర్మెన్, ఎండీ అమితవ ముఖర్జీ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎన్ఎండీసీ సమావేశ మందిరంలో మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ జనరల్ బాడీసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గుర్తించిన మైనింగ్ నిలువలు 22 శాతం ఉండగా, వీటిలో సమగ్ర అన్వేషణ జరిగినవి కేవలం 6శాతం మాత్రమేననీ, ప్రస్తుతం మైనింగ్ జరుగుతున్నది రెండు శాతం మాత్రమేనని పేర్కొన్నారు. ఈ రెండు శాతాన్ని రెట్టింపు చేస్తే మైనింగ్ జీడీపీ నాలుగు శాతం వృద్ధి చేకూరుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మైనింగ్ పరిశ్రమలను అధ్యయనం చేసిన ఫెజర్ ఇన్స్టిట్యూట్ అత్యుత్తమ 100 పరిశ్రమల జాబితాను రూపొందించగా దానిలో భారత్ కు స్థానం లేకపోవడం ఆలోచించాలని తెలిపారు. పర్యావరణ హితంగా మైనింగ్‌ను నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొక్కలు నరకడం కాదనీ, వాటిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మూతపడిన గని ప్రాంతాలను పూర్వస్థితికి తీసుకురావటం ద్వారా.. పచ్చదనాన్ని వద్ధి చేయాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయ మాజీ అధ్యక్షులు ఎండి షఫీయుద్దీన్, వి డి. రాజగోపాల్, నరసయ్య , హైదరాబాద్ చాప్టర్ మాజీ అధ్యక్షులు బి.ఆర్.వి సుశీల్ కుమార్,ఎన్ఎండీసీ డైరెక్టర్ టెక్నికల్ వినయ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

చైర్మెన్‌గా వినయ్ కుమార్ ఎన్నిక..

సమావేశంలో కొత్త కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. అధ్యక్షులుగా వినయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎమ్మెస్ వెంకట్రామయ్య, కార్యదర్శిగా ఎల్ కృష్ణ, జాయింట్ సెక్రెటరీగా వి బాలకోటి రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ ఎస్ కే సింహం ఎంపికయ్యారు. మరో తొమ్మిది మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

87 స్థానాల్లో పోటీ

- అభ్యర్థులతోపాటు మ్యానిఫెస్టో విడుదల
- తెలంగాణలో బాలకృష్ణ ప్రచారం
- టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వం



నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 87 స్థానాల్లో పోటీచేస్తుందని తెలుగుదేశం తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. ఇప్పటికే 30 మందితో జాబితా సిద్ధంగా ఉందన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆమోదం లభించగానే మ్యానిఫెస్టోతోపాటు అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌భవన్‌లో సహచర నాయకులతో కలిసి మీడియాతో సోమవారం మాట్లాడారు. 'రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును ములాఖాత్‌లో కలిసాను. రాష్ట్ర రాజకీయ పరిస్థితులను వివరించాను. తెలంగాణలో టీడీపీ బలంగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీచేస్తాం. జనసేనతో కలిసి పొత్తు పెట్టుకోవాలా? లేదా? అనేది త్వరలో స్పష్టత వస్తుందన్నారు. టీడీపీ తరపున రాష్ట్రంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రచారం చేస్తారని' వివరించారు. చంద్రబాబు మంగళవారం బయటకు వస్తారని భావిస్తున్నట్టు చెప్పారు. ఆయన ఆరోగ్యంపై దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇతర పార్టీల నుంచి టీడీపీలో చేరేందుకు చాలా మంది సంప్రదిస్తున్నారనీ, కాంగ్రెస్ కంటే రాష్ట్రంలో టీడీపీనే బలంగా ఉందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో బీసీలకు పెద్దపీట వేస్తామని ప్రకటించారు. అభ్యర్థులు పోటీచేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గ్రేటర్‌లో కాకుండా తెలంగాణ జిల్లాల్లో బాలకృష్ణ ప్రచారం చేస్తారని చెప్పారు. టీడీపీ మ్యానిఫెస్టో అందరికీ ఆదర్శంగా ఉంటుందన్నారు. విలేకర్ల సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం, ప్రధాన కార్యదర్శులు జక్కలి ఐలయ్యయాదవ్, అజ్మీరా రాజునాయక్, తెలుగు మహిళ అధ్యక్షుఆలు భవనం షకీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే ఆమోదించాలి

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. వచ్చే ఏడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందే వీటిని అమలు చేయాలని పిటిషన్ లో కోరారు. పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఇటీవలే అది చట్టరూపం దాల్చిన విషయం తెలిసిందే.

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 'నారీ శక్తి వందన్ అధినియమ్' పేరుతో ప్రవేశపెట్టిన బిల్లుకు సెప్టెంబర్ 20న లోక్‌సభలో, 21న రాజ్యసభలో ఆమోదం లభించింది. సెప్టెంబర్ 28న రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఆ బిల్లు చట్టరూపం దాల్చింది. అయినప్పటికీ ఈ చట్టం ప్రస్తుతం అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. జనగణన, డీలిమిటేషన్ తరువాత ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నట్టు బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభకు తెలిపారు.

ఇలా ఈ చట్టం అమలు ఆలస్యమవుతుండటంపై కాంగ్రెస్ నేత డాక్టర్ జయ ఠాకూర్ సోమవారం సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

చట్టం అమలుకు ఉన్న అడ్డంకులను చెల్లనివిగా ప్రకటించి తక్షణమే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇదిలాఉంటే, పార్లమెంట్ ఇటీవల ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా డిమాండ్ చేశారు. ఈ దిశగా ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు ఐక్య పోరాటం చేస్తాయని ప్రకటించారు.

చెన్నైలో డీఎంకే మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 'మహిళా హక్కుల మహానాడు' సదస్సులో ఆమె ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల్లో మహిళలకు రాజీవ్ గాంధీ 33 శాతం రిజర్వేషన్లు తెచ్చారని, ఆ స్ఫూర్తితో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు నెగ్గేందుకు పెద్దఎత్తున ఒత్తిడి తెచ్చామని అన్నారు.



పాలస్తీనా ప్రజల హక్కులు కాపాడాలి

- అంతర్జాతీయ సమాజం ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలి
- హింస ఎప్పటికీ పరిష్కారం కాదు
- శాశ్వత శాంతిని నిర్ధారించడానికి దౌత్యపరమైన ప్రయత్నాలు
- పాలస్తీనాకు సంఘీభావం తెలిపిన ఇండియా కూటమి
- పాలస్తీనా అంబాసిడర్ కు సంఘీభావ లేఖ అందజేత



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

వామపక్షాలు, కాంగ్రెస్, జేడీయూ, ఎస్పీ, బీఎస్పీ తదితర అనేక రాజకీయ పార్టీల నేతలు సోమవారం న్యూఢిల్లీలో పాలస్తీనా రాయబారిని కలుసుకుని పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ లేఖ ఇచ్చారు.

ఇజ్రాయిల్, పాలస్తీనా వివాదం నేపథ్యంలో సోమవారం ఢిల్లీలోని పాలస్తీనా అంబాసిడర్‌కు ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు, నేతలు సంఘీభావ లేఖ అందజేశారు. "హింస ఎప్పటికీ పరిష్కారం కాదని నమ్ముతున్నాము. అది విధ్వంసం, బాధలకు దారి తీస్తుంది. అందువల్ల ఘర్షణకు శాంతియుత పరిష్కారాన్ని తీసుకురావడంలో అంతర్జాతీయ సమాజం కృషిని పెంచాల్సిన అవసరాన్ని మేము నొక్కిచెప్తాము. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి, పాలస్తీనా ప్రజల హక్కులు, గౌరవాన్ని గౌరవించేలా అంతర్జాతీయ సమాజం ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలి. ఈ ప్రాంతంలో శాశ్వత శాంతిని నిర్ధారించడానికి దౌత్యపరమైన ప్రయత్నాలు, బహుపాక్షిక కార్యక్రమాలను తీవ్రతరం చేయాలి" అని కోరారు."గాజాలో కొనసాగుతున్న సంక్షోభం, పాలస్తీనా ప్రజల బాధల గురించి మేము మా తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాము. గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ విచక్షణారహితంగా బాంబు దాడి చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది మారణహోమానికి ప్రయత్నమని మేము విశ్వసిస్తున్నాము. అమాయకుల ప్రాణనష్టం, ఇండ్లు, మౌలిక సదుపాయాల ధ్వంసం జరగకుండా నిరోధించడానికి అన్ని శత్రుత్వాలను తక్షణమే నిలిపివేయాలని మేము కోరుతున్నాము" అని పేర్కొన్నారు.

"గాజా ప్రజలకు అత్యవసరంగా, అడ్డంకులు లేకుండా మానవతా సహాయం అందించాలని మేము పిలుపునిస్తున్నాము. ఆహారం, నీరు, వైద్య సహాయంతో సహా అవసరమైన సామాగ్రి ఎటువంటి ఆటంకం లేకుండా బాధిత ప్రజలకు చేరేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు."మహాత్మా గాంధీ మాటల్లో "పాలస్తీనా అరబ్బులకు చెందినది. అదే అర్థంలో ఇంగ్లండ్ ఆంగ్లేయులకు, ఫ్రాన్స్ ఫ్రెంచ్ వారికి చెందినది" అని మేము గట్టిగా విశ్వసిస్తాము. ఇది పాలస్తీనియన్ల సార్వభౌమాధికారం. ప్రజలు, వారి మాతృభూమిపై ఇతర దేశాల హక్కు వలె, ప్రాదేశిక హక్కులను గుర్తించే ప్రాముఖ్యతపై దాని నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. పాలస్తీనా ప్రజలు 75 ఏండ్లుగా అపరిమితమైన బాధలను అనుభవిస్తున్నారని గుర్తించి, వారి దుస్థితికి ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని మేము గట్టిగా చెబుతున్నాము. ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు అనుగుణంగా 1967 సరిహద్దుల వెంబడి స్వతంత్ర పాలస్తీనా రాజ్య స్థాపనను గుర్తించాలని మేము అంతర్జాతీయ సమాజాన్ని కోరుతున్నాము. ఇటువంటి గుర్తింపు ఇజ్రాయిల్-పాలస్తీనా వివాదానికి న్యాయమైన, శాశ్వత పరిష్కారాన్ని నిర్ధారించడానికి కీలకమైన దశ. పాలస్తీనా ప్రజలకు వారి స్వంత విధిని నిర్ణయించడానికి, శాంతి, భద్రతతో జీవించే అవకాశాన్ని అందిస్తుంది" అని పేర్కొన్నారు. లేఖపై సంతకం చేసిన వారిలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, సుభాషిణి అలీ, మాజీ మంత్రి మణిశంకర్ అయ్యర్, ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా, సీపీఐ(ఎంఎల్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, మాజీ ఎంపి మహ్మద్ అఫ్జల్, జేడీయూ నేత కె.సి త్యాగి, మాజీ మంత్రి జెనా శ్రీకాంత్, ఎస్పీ ఎంపీ జావేద్ అలీ ఖాన్, ముజఫర్ షా (జమ్మూ కాశ్మీర్), మాజీ ఎంపీ సంతోష్ భారతీయ, బీఎస్పీ ఎంపీ దానిష్ అలీ, మాజీ ఎంపీలు షాహిద్ సిద్ధిఖీ, మహ్మద్ అదీబ్, నదీమ్ ఖాన్ ఉన్నారు.

జీతం లేని కార్మికుల పెరుగుదల

- ఆరేండ్ల కనిష్ట స్థాయికి 15 ఏండ్లపై బడిన వారి నిరుద్యోగం రేటు
- నిరుద్యోగ రేటు గ్రామీణ ప్రాంతాల్లో 2.4 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 5.4 శాతానికి తగ్గుదల
- పీఎల్ఎఫ్ఎస్ రిపోర్ట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



దేశంలో గణనీయమైన సంఖ్యలో కార్మికులు స్వయం ఉపాధి లేదా వేతనం లేని పనిలో ఉన్నారు. జులై 2022 నుంచి జూన్ 2023 వరకు పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) రిపోర్ట్ స్పష్టం చేసింది. అంతేకాకుండా, ప్రధాన మత సమూహాలలో, ముస్లింలు మాత్రమే తమ శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (ఎల్ఎఫ్పిఆర్), కార్మికుల జనాభా నిష్పత్తి (డబ్ల్యూపీఆర్)లో క్షీణతను ఎదుర్కొన్నారని డేటా పేర్కొంది.15 ఏండ్లు .. అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి నిరుద్యోగిత రేటు 3.2 శాతంతో ఆరేండ్ల కనిష్ఠ స్థాయికి చేరుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 2017-18లో 5.3 శాతం నుంచి 2022-23లో 2.4 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 7.7 శాతం నుంచి 5.4 శాతానికి తగ్గినట్టు డేటా స్పష్టం చేసింది.

స్వయం ఉపాధిలో పెరిగిన వాటా

పీఎల్ఎఫ్ఎస్ రిపోర్ట్ ప్రకారం, సాధారణ కార్మికులు, సాధారణ వేతన తరగతి కంటే ఎక్కువ సంఖ్యలో వ్యక్తులు స్వయం ఉపాధి పొందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో సాపేక్షంగా ఎక్కువ సంఖ్యలో ప్రజలు స్వయం ఉపాధికి విరుద్ధంగా జీతాలతో కూడిన ఉద్యోగాలను కలిగి ఉన్నారు.

పీఎల్ఎఫ్ఎస్ కార్మికులకు ఉద్యోగ స్థితిని మూడు విస్తృత వర్గాలుగా విభజిస్తుంది. స్వయం ఉపాధి,, సాధారణ వేతనం లేదా జీతాలు తీసుకునే ఉద్యోగులు. ,సాధారణ కార్మికులు. స్వయం ఉపాధి పొందిన వారు మొత్తం రేటు 2021-22లో 55.8 శాతం, 2020-21లో 55.6 శాతం నుంచి 2022-23లో 57.3 శాతానికి పెరిగింది. 2017-18, 2018-19లో ఇది దాదాపు 52 శాతంగా ఉంది.

"స్వయం ఉపాధిలో గ్రామీణ ప్రాంతాల్లో సొంతంగా పని చేసే రైతులు, చేనేత కార్మికులు, కుమ్మరులు వంటి వారి స్వంత పని చేసుకునేవారు ఎక్కువగా ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో రెడ్ వాలాలు, ఠేలే వాలాలు, కబాడీలు, బార్బర్‌లు, టైలర్లు, విక్రేతలు, వీధిలో పని చేసేవారు ఉన్నారు. మొత్తం శ్రామికశక్తిలో స్వయం ఉపాధి పొందే వాటా పెరుగుతోంది. దానిలో ఎక్కువ పెరుగుదల జీతం చెల్లించని కుటుంబ కార్మికులు, గ్రామీణ ప్రాంతాల్లో స్వంత పని చేసేవారు ఉన్నారు" అని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఇన్‌ఫార్మల్ సెక్టార్ అండ్ లేబర్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ సంతోష్ మెహ్రోత్రా అన్నారు. "ఒక సాధారణ కార్మికుడు జీతం పొందుతాడు, స్వయం ఉపాధిలో చెల్లించని కుటుంబ కార్మికులు ఏమీ పొందలేరు. గ్రామీణ ప్రాంతాల్లో సాగు చేసే వారు, పంట పూర్తయినప్పుడు, వారు దానిని విక్రయించినప్పుడు ఏదైనా సంపాదిస్తారు"అని అన్నారు. మంచి పని, వేతనాలు లేకపోవడం వల్ల ప్రజలు స్వయం ఉపాధిని ఎంచుకుంటున్నారని ఆయన తెలిపారు.

గృహాల్లో పనిచేసె వారి శాతం 2021-22లో 17.5 శాతం, 2020-21లో 17.3 శాతం నుండి 2022-23లో 18.3 శాతానికి పెరిగింది. ఐదేండ్లలో ఆర్థిక వ్యవస్థలో తీవ్ర మందగమనం పెరిగింది. 2022-23లో తయారీ రంగంలో పనిచేస్తున్న వారి శాతం 11.4 శాతం, ఇది 2021-22లో 11.6 శాతం వద్ద కొంతమేర ఎక్కువగా ఉంది. 2022-23లో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారి శాతం 13 శాతం. ఇది 2021-22, 2020-21లో వరుసగా 12.4 శాతం, 12.1 శాతం.

వాణిజ్యం, హెూటల్, రెస్టారెంట్ రంగంలో పనిచేస్తున్న వారు 2020 నుంచి 2023 వరకు దాదాపు 12 శాతం వద్ద నిలిచిపోయారు.

రవాణా, నిల్వ, సమాచార రంగాలలో పని చేస్తున్న వారి శాతంలో ఇదే విధమైన ధోరణిని గమనించవచ్చు, ఇక్కడ కేవలం 5 శాతం మంది మాత్రమే పనిచేస్తున్నారు. దేశంలో పట్టణ ప్రాంతాల్లో ఎటువంటి నిర్దిష్ట సామాజిక భద్రతా ప్రయోజనాలకు అర్హత లేని సాధారణ వేతనం/జీతం పొందే ఉద్యోగుల 2020-21లో 50.1శాతం నుండి 2022-23లో 49.4 శాతానికి తగ్గింది.

ముస్లిం సమాజంలో మాత్రం ఎల్ఎఫ్పిఆర్, డబ్ల్యూపిఆర్ పడిపోయింది. ముస్లింలకు, ఎల్ఎఫ్పిఆర్ 2020-21లో 35.5 శాతం, 2021-22లో 35.1 శాతంగా ఉంది. 2022-23లో ఇది 32.5 శాతానికి తగ్గింది. అదేవిధంగా, ముస్లింల డబ్ల్యూపిఆర్ 2020-21లో 33.9 శాతం 2021-22లో 33.5 శాతంగా ఉంది. 2022-23లో ఇది 32.5 శాతానికి తగ్గింది.

భారీగా నగలు, నగదు పట్టివేత

నవతెలంగాణ- విలేకరులు

ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం భారీగా నగలు, నగదు, ఇతర వస్తువులు పట్టుబడ్డాయి. రంగారెడ్డి జిల్లా మాదాపూర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదాపూర్ జోన్ ఎస్ఓటీ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలు, నగదు పట్టుబడ్డాయి. ఎలాంటి పత్రాలు లేకుండా బషీర్‌బాగ్‌లోని ఓ నగల షాపు నుంచి వాహనంలో ఇక్కడికి అరు పెట్టెలలో తరలిస్తున్న 17 కిలోల బంగారం, 17 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మియాపూర్ చౌరస్తాలో ఆల్విన్ కాలనీ చౌరస్తా వద్ద రూ.14 లక్షలు పట్టుకున్నారు. తనిఖీల్లో దొరికిన బంగారం, వెండి, నగదును ఐటీ శాఖ అధికారులకు అప్పగించినట్టు మియాపూర్ సీఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సోసైటీ వద్ద తనిఖీల్లో రూ.32.39 లక్షలు పట్టుబడ్డాయి. గచ్చిబౌలి పోలీస్టేషన్ పరిధిలో రూ.10.39లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో రెండు ద్విచక్ర వాహ నాలు, ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవాడీగూడ ఎన్టీసీపీ బిల్డింగ్ సమీపంలో నార్త్ జోన్ టాస్క్‌ఫోర్సు, గాంధీనగర్ పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈ క్రమంలో కియా కారులో రూ.2కోట్ల 9లక్షలను పోలీసులు గుర్తించారు. సరైన పత్రాలు లేకపోవడంతో నగదుతోపాటు కారు, ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు. ఆరుగురిని అరెస్టు చేసినట్టు డీసీపీ పి.రాధాకిషన్‌రావు తెలిపారు. కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తాళ్లూరి సినిమా థియేటర్ రోడ్డులో ద్విచక్రవాహనంపై వచ్చిన వ్యక్తి వద్ద రూ.30లక్షలను పోలీసులు సీజ్ చేశారు. వనస్థలిపురంలో ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు రూ.29.40 లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

కరీంనగర్‌లో రూ.2.36 కోట్లు పట్టివేత

కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు చేపట్టిన వాహన తనిఖీల్లో రైటర్ సేఫ్ గార్డ్ ప్రయివేట్ లిమిటెడ్' వ్యాన్‌లో సరైన ఆధారాలు లేని రూ.2కోట్ల 36లక్షల 48,494 పట్టుకున్నారు. వాటిని రిటర్నింగ్ అధికారి సమక్షంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్టు సీపీ సుబ్బారాయుడు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.2,84,67,452 పట్టుకున్నట్టు వివరించారు.

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్గేట్ వద్ద ఆదివారం సాయంత్రం నలుగురి నుంచి రూ.కోటి 82 లక్షలను పోలీసులు సీజ్ చేశారు. నగదును నల్లగొండలోని ట్రెజరీ కార్యాలయంలో డిపాజిట్ చేసినట్టు సబ్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి తెలిపారు.

మరో 29 మందికి బీఆర్ఎస్ బీ-ఫామ్‌లు

- సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందజేత
- మొత్తం 98కి చేరిన సంఖ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి సోమవారం మరో 29 మంది అభ్యర్థులు బీ-ఫామ్‌లను అందుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ వారందరికీ వాటిని అందజేశారు. దీంతో ఆ పార్టీ నుంచి ఇప్పటి వరకూ మొత్తం బీ-ఫామ్‌లు అందుకున్న వారి సంఖ్య 98 చేరింది.

సోమవారం బీ-ఫామ్‌లు అందుకున్న వారు...

1. కల్వకుంట్ల సంజయ్
2. డాక్టర్ ఎమ్.సంజయ్ కుమార్
3. కొప్పుల ఈశ్వర్
4. కోరుకంటి చందర్
5. పుట్ట మధు
6. చింత ప్రభాకర్
7. చామకూర మల్లారెడ్డి
8. కేపీ వివేకానంద్
9. మాధవరం కష్ణారావు
10. మంచిరెడ్డి కిషన్ రెడ్డి
11. పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి
12. టి. ప్రకాశ్ గౌడ్
13. కాలె యాదయ్య
14. కొప్పుల మహేశ్ రెడ్డి
15. మెతుకు ఆనంద్
16. ముఠా గోపాల్
17. కాలేరు వెంకటేశ్
18. దానం నాగేందర్
19. మాగంటి గోపీనాథ్
20. టి. పద్మారావు
21. లాస్య నందిత
22. గొంగిడి సునీత
23. శానంపూడి సైదిరెడ్డి
24. డి.ఎస్.రెడ్యానాయక్
25. బానోత్ శంకర్ నాయక్
26. చల్లా ధర్మారెడ్డి
27. ఆరూరి రమేశ్
28. గండ్రవెంకట రమణారెడ్డి
29. మాణిక్‌రావు

1000వ రోజుకు చేరిన

బీఈఎంఎల్ ఆందోళన



తిరువనంతపురం : భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్) ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేరళలోని పాలక్కడ్‌లో చేపట్టిన ఆందోళన 1000వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో కంజికోడ్ యూనిట్‌లోని ఉద్యోగులు తమ నిరసన వ్యూహాలను సమీక్షించనున్నారు. సైనిక వాహనాలు, మెట్రో కోచ్‌లు మరియు మైనింగ్ వాహనాల తయారీకి బీఈఎంఎల్ ప్రసిద్ధి చెందింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రూ. 56,000 కోట్ల విలువైన మినీ రత్న కంపెనీని రూ. 2,000 కోట్ల కంటే తక్కువ మొత్తానికి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నదని కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. బీఈఎంఎల్‌లో 54.03శాతంగా ఉన్న ప్రభుత్వ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 26శాతం ఉపసంహరించుకుంటునట్టు కేంద్ర ప్రభుత్వం 2021 జనవరిలో ప్రకటించింది. ప్రకటన వెలువడినప్పటి నుంచి కంపెనీలోని నాలుగు యూనిట్లలోని కార్మికులు (కంజికోడ్ (కేరళ), కోలార్ గోల్డ్ ఫీల్డ్ (కర్నాటక), మైసూరు (కర్నాటక), బెంగళూరు (కర్నాటక) ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. దేశ రక్షణ మరియు దేశీయ రైలు రవాణా వ్యవస్థ మరియు మైనింగ్ పరిశ్రమతో సహా ఇతర కీలక రంగాలకు బీఈఎంఎల్ చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాలను కోసం చేస్తున్న తన నిరసన పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, తక్షణమే ప్రయివేటీకరణ చర్యలను ఉపసంహరించుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యుత్ గుత్తేదార్ల లైసెన్స్ గడువు ఐదేండ్లకు పెంపు

- మంత్రి జగదీష్ రెడ్డికి అసోసియేషన్ కృతజ్ఞతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టర్లుగా పనిచేస్తున్న గుత్తేదారులకు లైసెన్స్ గడువును మూడేండ్ల నుంచి ఐదేండ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. లైసెన్స్ రుసుమును కూడా భారీ తగ్గించింది. ఇది ఈ నెల తొమ్మిదో తేదీ నుంచే వర్తిస్తుందని ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర సర్కారు జీవో 22ని జారీ చేసింది. దీంతో ఎస్పీడీసీఎల్, యస్పీడీసీఎల్ కాంట్రాక్టులు చేస్తున్న వారికి మేలు చేకూరనున్నది. రెండు సార్లు జరిగిన చర్చల్లో ఎస్-ఎస్ఆర్ రేట్లను పెంచుకోవడంతోపాటు లైసెన్సింగ్ బోర్డులో ఇద్దరు సభ్యులుగా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులను తీసుకోవడంలో అసోసియేషన్ విజయవంతమైంది. మంత్రి జగదీశ్‌రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావుకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శివకుమార్, యస్‌కే. మాజిద్ అహ్మద్, లైసెన్సింగ్ బోర్డు సభ్యులు పి.సదానంద్, ఎన్.పర్వతాలు కృతజ్ఞతలు తెలిపారు.

చేతులెత్తి మొక్కుతున్నా నిధులు ఆపకండి

- విద్యుత్ సంస్థల ప్రగతిని అడ్డుకునే ప్రయత్నంలో కొందరు ఐఏఎస్‌లు : తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ విద్యుత్ సంస్థలకు వస్తున్న ఆదరణ చూసి కొందరు ఐఏఎస్ అధికారులు ఓర్వలేకపోతున్నారనీ, వారికి చేతులెత్తి మొక్కుతున్నా ప్రగతిని అడ్డుకోకుండా నిధులను విడుదల చేయాలని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు కోరారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ చెప్పినా తమ సంస్థలకు నిధులు విడుదల చేయడం లేదని వాపోయారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే విద్యుత్ సరఫరాలో లోపం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఇదే విషయంపై సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదన్నారు. తమను ఐఏఎస్ అధికారులు ఉద్యోగంలోకి తీసుకోలేదనీ, పనితనం చూసి సీఎం కేసీఆర్ ఉద్యోగాలిచ్చారని చెప్పారు.

ఘనంగా సత్యం చారి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - హస్తినాపురం

బీఆర్ఎస్ హస్తినాపురం డివిజన్ ప్రెసిడెంట్ మే రెడ్డి ఆందోజ్ సత్యం చారి జన్మదిన వేడుకలను కీర్తన ఫౌండేషన్ అనాథాశ్రమంలో బి.ఆర్.ఎస్.వి నాయకుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు సాయంత్రానికి భోజనం ఏర్పాట్లు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తోచిన సహాయ సహకారాలు అందించే వ్యక్తి సత్యం చారి అని అన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సత్యం చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు కర్మన్ ఘాట్ ఆలయ డైరెక్టర్ నారగోని శ్రీనివాస్ యాదవ్, రోహిత్ రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ-చైతన్యపురి

బీఆర్ఎస్ ఆర్కే పురం డివిజన్ ముఖ్య నాయకుల కార్యకర్తల విస్తృత సమావేశం, స్వర్ణ కంచి నుంచి ర్యాలీ మంగళవారం ఉంటుందని కావున స్వర్ణకంచి గ్రీన్ హిల్స్ కాలనీ కమాన్ దగ్గరికి 10 గంటలకు కాంగ్రెస్ నాయకులు రాగలరని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీన్ హిల్స్ కాలనీ లో నీ పార్టీ కార్యాలయం లో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్టు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అనుచరించవలసిన వ్యూహాల పైన దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. స్వర్ణ కంచి షాపింగ్ మాల్ నుంచి ర్యాలీ పార్టీ కార్యాలయం వరకు ఉంటుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా మణులు హాజరుకావాలని కోరారు.

ప్రజల కోసం పనిచేసేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి
- అల్మాస్‌గూడలో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం గ్రీన్ జోన్,ఓపెన్ జోన్ తొలగింపు ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో అల్మాస్ గూడ ఆడివిరెడ్డి గార్డెన్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి అనుగుణంగా చట్టాలను చట్ట సభల ద్వారా మార్చి ప్రజలకు న్యాయం చేసేది సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు .రంగారెడ్డి జిల్లాలోని కొన్ని గ్రామాలకు గుదిబండగా మారిన 111 జీవో అయినా, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు సమస్యగా మారిన గ్రీన్,ఓపెన్ జోన్ లు అయినా వాటిని ప్రజలకు ఉపయో గపడేలా అడుగులు వేసేది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన బాధ్యతను నేరవేర్చనాని,ప్రజల సమస్యను పరిష్కరించానన్నారు. ప్రజల సమస్యలను మానవతా దక్పథంతో అర్థం చేసుకొని పరిష్కరించే గొప్ప నాయకులుగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారాని మంత్రి పేర్కొన్నారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని పలు ప్రాంతాల ప్రజలకు గుదిబండగా మారిన గ్రీన్,ఓపెన్ జోన్లను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చినందుకు ఆయా కాలనీల ప్రజలు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఘనంగా సన్మానించారు. అనేక సంవత్సరాలుగా ఉన్న సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి మంత్రి పరిష్కరించారని,ఎప్పుడు సబితమ్మకు అండగా ఉంటామన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు బీఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం బాలాపూర్‌లో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు.తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి, మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో యావత్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడు అని,ఉద్యమ నేతనే సీఎంగా సాధించిన అపూర్వ అభివద్ధి కొనసాగింపుగా చరిత్రలో నిలిచి పోతుందన్నారని తెలిపారు. సబ్బండ వర్గాల సంక్షేమాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చిన మ్యానిఫెస్టో ఇది అని అన్నారు.బీఆర్ఎస్ మ్యానిఫెస్టో మాత్రమే కాదని తెలంగాణ ప్రజల మ్యానిఫెస్టోగా మంత్రి అభివర్ణించారు. మ్యానిఫెస్టో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండాను రెపరెపలాడించి హ్యాట్రిక్ సీఎం గా కేసీఆర్ ను గెలిపిస్తుందన్నారు. తొమ్మిదిన్నరేండ్లుగా ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఘునందనాచారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగెటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ చిగిరింత శ్రీరాంరెడ్డి, మల్లాపూర్ మాజీ ఉప సర్పంచ్ పి.వెంకట్ రెడ్డి,కే.నాగేందర్ గౌడ్,పి.సంతోష్ కుమార్,తుపాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బ్యాగుల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

- సుమారు రూ. 10 లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని రెడ్ వాటర్ ట్యాంక్ ఎదురుగా నెలకొల్పిన వనస్థలిపుర యాట్ బ్యాగ్ షాపులో సోమవారం తెల్లవారు జామున ఆరు గంటలకు భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం రెడ్ ట్యాంకు ఎదురుగా ఉన్న బిల్డింగ్ లో మునుగునూరుకు చెందిన బీరదార్ నెలకొల్పిన వనస్థలిపుర యాట్ బ్యాగ్ షాపులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వనస్థలిపురం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు పది లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లి ఉండవచ్చునని, ప్రమాదానికి కారణమైన విషయంపై పలు కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశామని సీఐ జలంధర్ రెడ్డి తెలియజేశారు.

28 కేజీల గంజాయి పట్టివేత..

నవతెలంగాణ-హయత్‌నగర్

సెలవు దినాలను ఆసరాగా చేసుకొని భారీగా గంజాయిని రాష్ట్రం దాటించాలనుకున్న నేరస్తులను హయత్ నగర్ ఎక్సైజ్ అధికారులు, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సరూర్ నగర్ టీమ్స్ సంయుక్తంగా దాడులు చేసి అరెస్టు చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ వద్ద ప్రయివేటు వాహనాలను తనిఖీ చేస్తుండగా విశాఖ పట్నం వయా భద్రాచలం నుంచి హైదరాబాద్ వచ్చే ఒక ప్రయివేటు వాహనంలో తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు ఒక్కొక్కరి వద్ద ఏడు పాలిథిన్ ప్యాకెట్లలో సుమారుగా 28 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇంకో వాహనంలో ఒక బాలుడి వద్ద 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని రెండు కేసులు నమోదుచేసి ఇద్దరిని రిమాండ్‌ను, మైనర్‌ను స్టేట్ హోం కి తరలించారు. వీరు గంజాయిని తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు రవాణా చేస్తున్నట్టు తమ విచారణలో తేలిందని హయత్ నగర్ ఎక్సైజ్ సి.ఐ శ్రీ టి.లక్ష్మణ్ గౌడ్ తెలియజేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారుగా రూ. 8 లక్షల 25 వేల విలువ ఉంటుందని వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, డేవిడ్ రవికాంత్, అసిస్టెంట్ కమిషనర్ఏ. చంద్రయ్య, సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి. రవీందర్ రావు ఆదేశాల మేరకు గంజాయిని రవాణాను నియంత్రణ చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే తనిఖీలు ముమ్మరం చేశామని, గంజాయి అక్రమ రవాణా పై గట్టి నిఘాను ఏర్పాటు చేసి నియంత్రణ చేస్తామని, యువత, బాలురు ఇలాంటి నేరాలలో చిక్కుకోవద్దని హెచ్చరించారు. డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఈ ఆపరేషన్ లో ప్రత్యేకంగా గంజాయి అక్రమ రవాణా సమాచారాన్ని సేకరించి పట్టుకున్నారు. ఎస్. ఐ లు బి.వెం కన్న, జి. హనుమంతు సిబ్బంది రాజీవ్, రవికాంత్, రమేష్, నాగరాజ్, శ్రీనివాస్, వీరోజి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం అన్నారు. ఇంటర్మీడియెట్ నుంచి ఎంబీబీఎస్ వరకూ చదివి అత్యుత్తమ ప్రతిభతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కురుమ నైపుణ్య విద్యా కమిటీ చైర్మెన్ గీతా కోటి నేతత్వంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం చీఫ్ ఎగ్జామినర్ డాక్టర్. ఎం. రాములు, జెఎన్టీయూ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్.ఎస్.యాదయ్య, జంట నగరాల కురుమ సంఘం అధ్యక్షులు నర్స వినోద్కుమార్, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్ట మల్లేశం, కె.నర్సింహ్మా,బండారు నారాయణ తదితరుల సమక్షంలో మెడల్స్ దవీకరణ, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆదివారం మధ్యాహ్నం ముస్లిం జంగ్ వంతెన వద్ద గల రాష్ట్ర కురుమ సంఘంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ, సివిల్ సర్వీసు పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు నిష్ణాతులైన అధ్యాపకుల వద్ద శిక్షణతో పాటు సూచనలు పాటించాలని సూచించారు. తెలంగాణ సర్కారు కోకాపేటలో కురుమ ఆత్మగౌరవ భవన్ నిర్మిస్తున్నదని గుర్తు చేశారు. కురుమలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. పేద కురుమ విద్యార్థులకు ముస్లింజంగ్ వద్ద గల కురుమ సంఘం భవనంలో వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శివకుమార్, విశాల్, నవీన్ కుమార్, దినేష్కుమార్, సాయినాథ్, రాఘవేందర్, శ్రీకాంత్, వినీత్ల తో పాటు వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూట్స్ కేర్ నక్షత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగాక్యాంప్

నవతెలంగాణ-నాగోల్

సూట్స్ కేర్ నక్షత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ వనస్థలిపురంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ క్యాంప్‌నకు పరిసర ప్రాంతం లోని ఆయా కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో సూట్స్ కేర్ నక్షత్ర హాస్పిటల్ వారు వినూత్నంగా నైబర్స్ కార్డుని ప్రజల కు అందించారు. ఈ కార్డ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి సంవత్సరకాలం వరకు ఉచితంగా హాస్పిటల్‌లో డాక్టర్స్ ఓపీ కన్సల్టేషన్ పొందవచ్చున, ఫార్మసీలో డిస్కౌంట్, ఇస్తూ ఆంబులన్స్ సౌకర్యాన్ని 5 కిలోమీటర్స్ లోపల ఉచితంగా అందిస్తామని, అలాగే మరెన్నో ఉపయోగాలు ఈ నైబర్స్ కార్డ్ ద్వారా ప్రజలకి సూట్స్ కేర్ నక్షత్ర హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. డాక్టర్ చక్రవర్తుల శ్రీవల్లి ఆధ్వర్యంలో వివిధ విభాగాలు చెందిన డాక్టర్లు వైద్య సేవలను అందించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతం కావడానికి తోడ్పడిన సూట్స్ కేర్ నక్షత్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోమశేకర్ రెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర మొగిలి,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రప్రకాష్, నర్సింగ్ సుపెరిండెంట్ నవ్య, సీతారాం,ఉష వెంపటి, సింధు, హర్ష మార్కెటింగ్ టీమ్ వెంకట్, విజయభాస్కర్, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొని వైద్య సేవలను అందించారు



రూ. 29 లక్షల 40 వేల పట్టివేత

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ జలంధర్ రెడ్డి నేతత్వంలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుష్మా చౌరస్తా వద్ద వనస్థలిపురం డిటెక్టివ్ సీఐ వెంకట్, ఎస్సై ఏడుకొండలు, ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ క్రమంలో వనస్థలిపురం హుడా సాయి నగర్ కి చెందిన ఉమేష్ జోషి టీఎస్ 09 ఈపీ 8531 నెంబర్ గల కారులో 29 లక్షల 40 వేల 500 రూపాయలను తరలిస్తుండగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నగదుకు సంబంధించిన పత్రాలు చూపించలేకపోవటంతో నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సీఐ జలంధర్ రెడ్డి తెలియజేశారు. ఈ నగదుకు సంబంధించిన పత్రాలు చూపించిన ఎడల ఉమేష్ జోషికి నగదు అందజేస్తామని, చూపించలేని ఎడల కేసు నమోదు చేస్తామని సీఐ తెలియజేశారు.

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ పరిధిలోని శ్రీ శ్రీ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన దుర్గమాత విగ్రహం వద్ద సీజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధివారం రాత్రి ఘనంగా పూజలు నిర్వహించారు.
నవతెలంగాణ-తుర్కయంజాల్



గోషామహల్ సమగ్ర అభివృద్ధియే ప్రథమం

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ - ధూల్‌పేట్

గోషామహల్ నియోజక వర్గం ప్రజల సమగ్ర అభివృద్ధియే ప్రథమంగా పార్టీలు పనిచేయాలని సీపీఐ(ఎం) గోషామహల్ కన్వీనర్ పి.నాగేశ్వర్, ప్రముఖ సంఘ సేవకులు సంజీవ్, టీడీపీ నేత జయరాజ్, బీఎస్పీ నాయకులు పి. దేవేందర్, అరుంధతి సేవ మండలి ఆర్గనైజర్ ఎం. నాగేశ్వర్ రావు, అవాజ్ గోషామహల్ కార్యదర్శి ఎండీ అయుబ్ ఖాన్, సీఐటీయూ నేత జే.యాదయ్య లు అన్నారు. గోషామహల్ ప్రజల కొనుగోలు శక్తి పెరిగే చర్యలు తీసుకోవడమే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రధాన ఎజెండా గా ఉండాలని 9 అంశాలతో కూడిన 'ప్రజా మ్యానిఫెస్టో' ని సీఐటీయూ ఆధ్వర్యంలో చుడిబజార్ అరుంధతి భవన్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని 9 అంశాల తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

హమాలీ లు, ఆటో, రిక్షా, షాప్ వర్కర్స్, ఇండ్లలో పనిచేసే శ్రామిక మహిళలకు తదితర అసంఘటిత కార్మికులు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్.సి. బస్తీల్లో ఇండ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. ఆయా బస్తీ ప్రాంతాలకు సరిపడా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆశా, అంగన్ వాడి, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. శాఖా లైబ్రరీలు ఆధునీకరించి పోటీ పరీక్షల్లో నిరుద్యోగ విద్యార్థులను ఆదరించాలన్నారు. చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పడానికి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆట స్థలాలు, ప్లే గ్రౌండ్ లు అభివృద్ధి చేయటం, పర్యావరణాన్ని రక్షించే చర్యలు చేపట్టాలన్నారు. ఈ అంశాలతో కూడిన సీఐటీయూ తీర్మానాన్ని మ్యానిఫెస్టో బలపరచాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బస్తీల కమ్యూనిటీ నాయకులు పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా ప్రక్షాళన

- ఇప్పటికైనా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో వంద శాతం ఓటింగ్ నమోదుకు తుది ఓటరు జాబితాను ప్రక్షాళన చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్‌లో ఓటింగ్ అవేర్నెస్, ఎన్నికల నిర్వహణపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 4న తుది జాబితా ప్రచురితమైనప్పటికీ కొత్తగా అర్హులైన 18సం. వయస్సు నిండిన వారు ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో పేర్లు తప్పులు, ఇల్లు మారిన వారైనా సరే అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికైనా ఓటరు జాబితాలో పేర్లు లేనివారు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఓటరు జాబితా విడుదల చేశామని, అందులో మీ పేరు ఉందో లేదో రీచెక్ చేసుకోవాలని అన్నారు. అందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1950, voter helpline app ద్వారా సరి చేసుకోవచ్చుని లేదా voters.eci.gov.in వెబ్ సైట్‌లో, లేదా మీ దగ్గరలోని బీ.ఎల్.ఓలను సంప్రదించవచ్చని తెలిపారు. బి.ఎల్.ఓ ల నెంబర్ల కోసం జీహెచ్ఎంసీ వెబ్ సైట్‌ను పరిశీలించవచ్చొన్నారు. ఓటరు తుది జాబితా విడుదలైన తర్వాత అక్టోబర్ 9 నాటికి 44,680 డెత్, డూప్లికేట్ ఓట్లను తొలగించామని తెలిపారు. నాలుగు నెలల నుంచి ఒకే కుటుంబ సభ్యుల పేర్లు అదే నియోజకవర్గంలో వేర్వేరు పోలింగ్ స్టేషన్లలో ఉన్న 3,56,830 ఓట్లను సరిచేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ ముగిసిన తర్వాత ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్‌లను పంపిణీ చేస్తామని తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో 80 సంవత్సరాలు పైబడిన, దివ్యాంగులకు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని, ఓటరు జాబితాలో గుర్తించిన 80 సంవత్సరాలు పైబడిన వారికి ఇప్పటికే ఫారం-12 డి ఇంటింటికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆప్షన్ ఇచ్చిన తర్వాత ఎవరైన పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేయకూడదని అన్నారు.



"తెలంగాణ తెచ్చినవ్" పాటను ఆవిష్కరించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- చైతన్యపురి

"తెలంగాణ తెచ్చినవ్... ప్రతి పల్లెను మెచ్చివ్.. ఆసరాగ నిలబడినవ్... అంధులకు వెలుగైనవ్...పాటను సీఎం కేసీఆర్‌కు అంకితమిస్తూ యువకవి కె.మురళీమోహన్ రాజు రచించిన పాటను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా సోమవారం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్‌కు అద్భుతమైన పాటను అందించిన రచయిత మురళీమోహన్ రాజును మంత్రి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎడిటర్ మార్త నాగులు, లోకల్ లీడర్ ఛానల్ ఎం.డి.శివ కృష్ణ, ఎస్.ఆర్.ఆర్.చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఎస్.రామచంద్ర రావు, చిత్ర లేఅవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్యాల నాగేష్, ప్రధాన కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి, పబ్లిసిటీ డిజైనర్ రమణ బ్రష్, అలహరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలి

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ- నాగోల్

బంగారు తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేస్తూ దేశంలోనే అభివృద్ధిలో, ప్రజాసంక్షేమ పథకాల అమలులో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్య మంత్రిగా హ్యాట్రిక్ సాధించాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. సోమవారం కొత్తపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గ్రేటర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ వైభవ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి కండువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ప్రజలందరూ బాగుండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నానని తెలిపారు. అలాగే కేసీఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.తెలంగాణలో అన్ని వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సమాన హక్కులు కల్పిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సోమిశెట్టి నాగరాజు స్వామి, ప్రెసిడెంట్ శ్రీకాంత్ శేరి, జనరల్ సెక్రెటరీ పెద్ది కార్తీక్ కుమార్, ట్రెసరర్ వెంకటేష్ పోలా,కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం : వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ బల్లన్స్ డెకొరేస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో



సోమవారం రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్, ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు , ఐబీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త, మాజీ బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగారిబ్బన్ కట్ చేసి పార్టీ బల్లన్స్ డెకొరేస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు వారికి స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీకాంత్, ఐబీఎఫ్ యూత్ అధ్యక్షుడు లోకేష్, యజమాని రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నాయకుల మధ్య సమన్వయకర్తగా జాగృతి అభ్యుదయ సంఘం



నవతెలంగాణ-వనస్థలిపురం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 'రైట్ ఓటు ఛాలెంజ్ " ప్రజా ఉద్యమం ద్వారా పోటాపోటీ ఓట్లు కొనే నాయకులను, ఓట్లు అమ్ముకునే ఓటర్లను, అసలు ఓటే వెయ్యని ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాలకు వనస్థలిపురంలోని జాగృతి అభ్యుదయ సంఘం స్వచ్ఛంద సంస్థ శ్రీకారం చుట్టింది. రైట్ ఓట్ ఛాలెంజ్ ' కార్యక్రమాల్లో భాగంగా సోమవారం 'వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘ కార్యాలయం' నందు జరిగిన సమావేశంలో ఉద్యమం రూపకల్పన, కార్యాచరణ ప్రణాళిక, విధులు, నిధులు, బాధ్యతలు అంశంపై చర్చించారు. భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన జాగతి సభ్యులతో పాటు భావ స్వారూప్యత కలిగిన సుమారు 50మంది పెద్దలతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీరో బడ్జెట్ పాలిటిక్స్ కన్వీనర్ శ్రీ పోతిరెడ్డి మాధవరెడ్డి విచ్చేసి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లు కుమ్మరించిన వారిని కూడా కాదని నిజాయితీ, నిబద్ధతతో, అంకిత భావంతో ప్రజలకు సేవ చేసే నిజమైన నాయకులను ప్రజలు ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో గెలిపిస్తున్నారని తెలిపారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి ఆలోచనా సరళిని మార్చుకుని ఈసీ నిబంధనలకు అనుగుణంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో గెలవాలని, ఆ దిశగా అభ్యర్థుల్లో మానసిక పరివర్తన కోసం స్థానిక ప్రజలు వారిచే ప్రమాణాలు చేయించాలన్నారు., ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల తంతును కొందరు స్వార్థపరులు ఒక జూదంలా మలిచారని, వారి వికృత రాచక్రీడలకు కొంతమంది అమాయకులు బలవుతున్నారన్నారు, పోలీస్ స్టేషన్‌లో ఉన్న నేరస్తులను విడిపించాలని కొందరు అవినీతి నాయకులు పోలీస్ అధికారులకు ఫోన్ లు చేసి ఒత్తిడి చేయడం వల్లనే నేరాలు పెరుగుతున్నాయని, సమాజంలో నేర ప్రవృత్తి పెరగడానికి ఇటువంటి స్వార్థ నాయకులే కారణమన్నారు.

సమాజ అభివృద్ధికి నాయకత్వం వహించే ప్రజా ప్రతినిధులు సరైన నిర్ణయాలు తీసుకుంటే ప్రజలంతా వారిని అనుసరిస్తారని అన్నారు, కాబట్టి ఓట్లు అమ్ముకునే అమాయక ఓటర్ల మీద అభాండాలు మోపకుండా నాయకులే వారి బుద్ధిని మార్చుకుని ప్రజల్లో మార్పు తీసుకురావాలని అన్నారు. సభాధ్యక్షులు భావన శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థుల అనవసర అధిక ఖర్చుల వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలు,నష్టాలు,అప్పులు గురించి నాయకులతో చర్చించి వారి ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, ఆ దిశగా పోటీ అభ్యర్థులందరిలో సమన్వయం తీసుకురాగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.అతి విలువైన ఓటుని కనీసం పదిరోజుల కిరాణా సరుకులకు కూడా సరిపోని డబ్బులకి, మధ్యం సీసాలకు అమ్ముకోవద్దని కోరారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు పోలీస్ శాఖ సహాయంతో ఎల్.బి నగర్ నియోజకవర్గం నందలి రద్దీ కూడళ్ళు, రైతు బజార్ ల వద్ద ఓటర్లను ఆకర్షించేవిధంగా పలు ప్రదర్శనలు నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో ఉద్యమ రూపకర్తలు సీహెచ్ ఆర్ కె .మూర్తి, ఇస్మాయిల్ గురూజీ, రవిశర్మ ప్రముఖ న్యాయవాది పోతురాజు, శ్రీరంగనాథ్, యాదా రామలింగేశ్వరరావు, పి.కష్ణాదిశేషు, శ్రీరాములు గౌడ్ ,రఘునాథ్ యాదవ్, గుద్దేటి నర్సింహులు, సీతారామ శర్మ, సత్యం, రామకష్ణ, ఓబులేష్ యాదవ్, సత్యనారాయణ, వెంకటేష్, కవితా గోపాల్ రెడ్డి, మధుబాల, పద్మావతి, క్రాంతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో ప్రతి గడపకూ బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు ఆ పార్టీ నాయకులు మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గడప గడపకూ వెళ్లి ప్రచారం చేశారు. సోమవారం మల్లాపూర్, చాణక్యపురి కాలనీ, దత్తాత్రేయ నగర్ కాలనీల్లో పర్యటించి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.

ఆపదలో ఆపన్న హస్తం అందిస్తున్న సీఎంఆర్ ట్రస్టు



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎంఆర్ ట్రస్టు ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు (స్థానిక సర్పంచ్ భర్త) ఉడుతల బలరాంగౌడ్ అన్నారు. మూడు చింతలపల్లి మండలం లోని కేశవరం గ్రామానికి చెందిన రాగుల సత్తయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బలరాంగౌడ్ మృతుడి కుటుంబసభ్యులకు పరామర్శించి సానుభూతి తెలిపారు. సీఎంఆర్ ట్రస్టు తరఫున మృతుడి కుటుంబానికి రూ. 5వేలనగదు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు భూమేష్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు చిత్తారియాదవ్, బాల నాగేశ్వర్‌రెడ్డి, ప్రదీప్, లక్ష్మీనారాయణ, కృష్ణ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- రాంపల్లిలో సిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ-కీసర

ప్రయివేట్ ఆస్పత్రి యాజమాన్యాలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో సిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రయివేట్ ఆస్పత్రుల నిర్వాహకులు ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం మల్లారెడ్డిని ఆస్పత్రి చైర్మెన్ వరకాల పెంటయ్యగౌడ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, నాగారం మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ ,కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్ గౌడ్, గోక కళావతి యాదగిరి మాజీ ప్రజాప్రతినిధులు, రాములు, సురేష్ తదితరులున్నారు.

బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం షురూ..



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం షురూ చేశారు. సోమవారం నాచారం 6 డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్‌లోని సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్ష్మారెడ్డికి రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పోచమ్మ టెంపుల్ ఫేజ్-2 సభ్యులు, కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. బండారికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని కాలనీ అధ్యక్షుడు వేముల మారయ్య, ప్రధాన కార్యదర్శి మీసాల యాదగిరి, బీసీసెల్ ప్రెసిడెంట్ విట్టల్ యాదవ్, యాదగిరి అందజేశారు. తనకు మద్దతు తెలిపిన లక్ష్మణ్‌రెడ్డి, రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజబాబు, పెంటయ్య, అశోక్, పాండునాయక్, మరియమ్మ, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామిని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ దర్శించుకున్నారు. సోమవారం ఆలయంలోని మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మండపంలో వజ్రేష్ యాదవ్‌ను వేద పండితులు ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని స్వామి వారిని మొక్కినట్లు తెలిపారు. అధిష్టానం తనకు టికెట్ ఇవ్వడం సంతోషం అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్, కీసర మండల అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిలాష్, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, బోగారం గ్రామం సర్పంచ్ కవిత జాహింద్ రెడ్డి, ముత్యాలు, చిక్కుడు రమేష్ వార్డ్ మెంబెర్ ముద్దం వెంకటేష్, నర్సంపల్లి గ్రామాధ్యక్షులు మంచాల ప్రభాకర్, తిమ్మాయిపల్లి గ్రామాధ్యక్షులు హరిబాబు గౌడ్, చీర్యాల గ్రామాధ్యక్షులు మధు,మంచాల ప్రవీణ్, రమేష్ ముదిరాజ్,మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం



ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చేపట్టిన సేవా కార్యక్రమాలు, ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణతో ఉప్పల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఈసీఎల్‌లోని పరివార్ హోటల్లో ఉప్పల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పేదలకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, దళితబంధు, రైతు బీమా పథకాలను అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధి, తొమ్మిది ఏండ్లలో చేశారని చెప్పారు. కేసీఆర్ దూర దృష్టితో భావితరాలకు బంగారు బాట వేసే దిశగా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బండారికి గెలుపునకు కార్యకర్తలు సమష్టి కృషితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి కుటుంబానికి పెద్ద దిక్కుగా అందరికీ అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.

ఎలాంటి రాజకీయ ప్రకటనలైనా లెక్కకు వస్తుంది

- ప్రకటనలకు అనుమతి తప్పనిసరి
- ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు
- జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ప్రసార మాధ్యమాలు ప్రింట్, ఎలక్ట్రానిక్, కేబుల్ ఛానళ్లలో ప్రసారమయ్యే ఎలాంటి రాజకీయ ప్రకటనలైనా సరే ఎన్నికల నియమావళి వర్తిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కేబుల్ ఆపరేటర్, యంయస్ఓ, మీడియా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో రోనాల్డ్ రోస్ మాట్లాడారు. పెయిడ్ న్యూస్‌ల పర్యవేక్షణకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎంసీఎంసీ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. కేబుల్ ఛానల్‌లో ఎన్నికల ప్రవర్తన నియమాలు అనుసరించి మతాలు, వర్గాలపై దాడి, అనుచిత వ్యాఖ్యలు లేకుండా ఉండాలని, హింసను ప్రేరేపించడం దేశ సార్వభౌమత్వానికి బంగం కలగకుండా వ్యక్తిగత దూషణ లేకుండా చూసుకోవాలన్నారు. లోకల్ ఛానల్‌లో రాజకీయ పార్టీల కు సంబంధించిన అన్ని రకాల ప్రకటనల కోసం ఎంసీఎంసీ కమిటీ ద్వారా ముందస్తుగా అనుమతి పొందాలి లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల ప్రకటనలకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోపే అనుమతి ఇస్తామన్నారు. రాష్ట్ర స్థాయి ప్రకటనలకు సీఈవో ఆఫీసులోని ఎంసీఎంసీ కమిటీ ద్వారా అనుమతి పొందాలన్నారు. ప్రకటనలు కూడా వార్తా రూపంలో ఉంటే వాటిని గుర్తించి పెయిడ్ న్యూస్‌గా రికార్డ్ చేయాలని అన్నారు. టీవీ ఛానల్‌లో ప్రసారమైన పెయిడ్ న్యూస్ ఖర్చులను అభ్యర్థుల ఎన్నికల ఖర్చులో కలపడం జరుగుతుందన్నారు. లోకల్ కేబుల్ నెట్వర్క్ ఛానల్‌లో వచ్చే అన్ని రాజకీయ పార్టీ ప్రకటనలు రికార్డ్ చేయడం జరుగుతుందని, ఎన్నికల రోజు ఎన్నికల ముందు రోజు కూడా ప్రకటనలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ప్రకటనల ఖర్చు అంగీకరించిన రేట్ల ప్రకారమే వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అక్టోబర్ 31 వరకు కొత్త ఓటర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎవరైనా తమ ఓటును ఒక ప్రాంతం నుండి వారు ఉండే ప్రాంతానికి మార్చుకోవచ్చని తెలిపారు. 2022 సంవత్సరంలో రెండు లక్షల 75 వేల ఓట్లను తొలగించడం జరిగిందని, 26 వేల మరణించిన ఓట్లను జాబితా నుండి తొలగించామన్నారు. హైదరాబాద్ జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల నియమావళిని అమలు చేస్తున్నామని నగర సరిహద్దుల్లో 18 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్‌తో కలసి ఎంసీఎంసీ కేంద్రం, సువిధ, 1950 కాల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ మధుసూదన్, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య, డిప్యూటీ ఈఈ అనంతంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ఒడి బియ్యం పోశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేతుల మీదగా అందుకున్న బీ ఫామ్‌ను మల్లన్న స్వామి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి నిర్వాహకులు గజమాలవేసి ఘనంగా సన్మానించారు. ఒగ్గు కళాకారుల డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ నెల 18న గుడ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన నిర్వహించే సీఎం సభ ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్, పీఏసీఎస్ చైర్మెన్ సద్ది సురేష్‌రెడ్డి, యూనిస్ పాషా, భాగ్యరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మహిళ అధ్యక్షురాలు సద్ది రమాదేవి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌కు రూల్స్ వర్తించవా?



- ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి కారు పార్కింగ్

నవతెలంగాణ-బోడుప్పల్

అడిషనల్ కలెక్టర్ ట్రాఫిక్ రూల్స్ తనకు పట్టవు అనుకున్నాడో.. చట్టాలు చేసేది మేమే కదా అనుకున్నాడో.. కానీ తన కారును రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేసి జనాలను ఇబ్బంది పెట్టాడు. వివరాల్లోకి వెళ్లితే బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) బ్యాంకు ముందు టీఎస్ 08ఎఫ్ ఎఫ్ 3933 నెంబరు కారును నడి రోడ్డుపై పార్కింగ్ చేయడంతో అటుగా వచ్చి పోయే వాహనాదారులకు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. మరి ట్రాఫిక్ పోలీసులు దీనిపై చర్యలు తీసుకుంటారా లేదా చూడాలి.

ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించడమే లక్ష్యం



- పూడూరు జితేందర్‌రెడ్డి
- రేవంత్‌రెడ్డిని దేవుడు తొక్కుతాడు : రాగిడి లక్ష్మారెడ్డి
- ఉప్పల్‌లో రాజీనామాల పర్వం

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లో కాంగ్రెస్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని పూడూరు జితేందర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ టికెట్‌ను మందమల్ల పరమేశ్వర్ రెడ్డికి కేటాయించడాన్ని నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పూడూరు జితేందర్‌రెడ్డి తో పాటు 200 మంది రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ విజయపురి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి నేర చరిత్ర కలిగిన ఉప్పల్ వసూల్ రాజాకు టికెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పార్టీ అధ్యక్షుడుగా అనర్హుడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి కాదు.. రేటు ఎంత రెడ్డి అంటూ ఘాటు వాక్యాలు చేశారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టిస్తున్నా డని విమర్శించారు. బైక్ మెకానిక్‌గా జీవితం కొనసాగించిన పరమేశ్వర్ రెడ్డి రూ.100 కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడించడమే లక్ష్యంగా తామందరం ప్రచారం నిర్వహిస్తామన్నారు. త్వరలోనే తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

రేవంత్‌రెడ్డిని దేవుడు తొక్కుతాడు : రాగిడి

గెలుపు గుర్రాల సీట్లు కేటాయించకుండా సీట్లు అమ్ముకున్న రేవంత్‌రెడ్డిని దేవుడు తొక్కేస్తాడని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో కొడంగల్‌లో తొక్కితే మల్కాజిగిరిలో పడ్డాడని తెలిపారు. కొడంగల్‌లో సైతం ఈసారి కూడా ఓడించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారికి టికెట్ కేటాయించకుండా ఇతరులకు ఎలా కేటాయిస్తావంటూ మండిపడ్డారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి గులాబీ గూటికి చేరిన బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు. కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో, రాజీవ్ గాంధీ నగర్ కాంగ్రెస్ నాయకుడు నితీష్ రెడ్డితో సహా 50 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు. రేవంత్ రెడ్డి అహంకార ధోరణి వల్లే కాంగ్రెస్ పార్టీ నాశనం అవుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో, కూకట్ పల్లి లో ఎమ్మేల్యే మాధవరం కృష్ణారావు కృషితో నియోజకవర్గం అభివృద్ధి ఒక వైపు, మరోవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అందరిని ఆదరిస్తున్నారనీ అన్నారు.

రాజేష్ రాయ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కేపీహెచ్‌బీ డివిజన్ జనరల్ సెక్రెటరీ రాజేష్ రాయ్ జన్మదినం సందర్భంగా, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, గోపి సాయి శ్రీనివాస్, నాని, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



● **ఎమ్మెల్యే కేపి వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో సీనియర్ నాయకులు సాయి బాబా, నయీమ్, మామ్మి గారి ఆధ్వర్యంలో కిషోర్ యాదవ్, దుర్గ ప్రసాద్, సాయి కుమార్, కురుమూర్తి, ఫజల్, షోయబ్, వెంకటేష్ యాదవ్‌లు సుమారు 200 మంది పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కేటీఆర్ మార్గ నిర్దేశనంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరిన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్ బేగ్, పర్శ శ్రీనివాస్, మూసాఖాన్, గోవర్దన్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు, యువకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శక్తివంతమైన పార్టీ : ఎమ్మెల్యే

జగద్గిరిగుట్ట: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ శక్తివంతమైన పార్టీగా ఎదుగుతుందని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్ చెందిన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ షబ్బీర్, సయ్యద్ ఉస్మాన్, సయ్యద్ జాకీర్, సుజిత్, సయ్యద్ నూరి, సయ్యద్ ఫార్హాద్‌లు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో సీనియర్ నాయకులు ఊర్మిళ, ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి చూపు బీఆర్ఎస్ వైపే ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్ బేగ్, పర్శ శ్రీనివాస్, నవాబ్, సింగారం మల్లేష్, మూసాఖాన్, రాంరెడ్డి, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల ముమ్మర తనిఖీలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టీసీ ఆదేశాల ప్రకారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ.క్రాంతి కుమార్ నేతృత్వంలో వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. సోమవారం పీఎస్ పరిధిలోని మహదేవపురం, దేవమ్మ బస్తీ చౌరస్తాలలో ఎస్సైలు రంజిత్ రెడ్డి, శంకర్‌ల నేతృత్వంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా రూ.1,20,000 లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎంతటి వారైనా నిబంధనను అతిక్రమించి వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ పోలీసు సిబ్బందికి అన్ని విధాలుగా సహకరించాలని సిఐ. క్రాంతి కుమార్ తెలిపారు.

శ్రీరాములు పిల్లల చదువు బాధ్యతలు తీసుకున్న ఎమ్మెల్యే



● **తక్షణ సాయం కింద రూ. 50 వేలు**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ యాదవ బస్తీకి చెందిన శ్రీరాములు యాదవ్, గూడ్ షెడ్ రోడ్‌లో కిరాణా షాపు నిర్వహించుకున్నాడు. ఆదివారం కిరాణా షాపులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించిన ఘటనలో శ్రీరాములు యాదవ్ అతని భార్య స్వప్న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. శ్రీరాములు తల్లి ఆండాళ్ ప్రస్తుతం ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ఇద్దరు ఆడపిల్లలు తల్లి ,తండ్రి చనిపోవడంతో అనాథలుగా మారారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి తక్షణ సహాయం కింద రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందించారు. వారి చదువు బాధ్యతలు తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. వికలాంగుడైన శ్రీరాములు వారి భార్య స్వప్న ఈ విధంగా చనిపోవడం ఎంతో బాధగా ఉందన్నారు. గతంలో తాను అందించిన మూడు చక్రాల వాహనం ద్వారా వ్యాపారాన్ని నడుపుకుంటూ శ్రీరాములు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని తెలిపారు. కానీ అనుకోని సంఘటనతో పిల్లలు అనాథలుగా మారడం మనసు కలచి వేసిందన్నారు.

యాప్రాల్‌లో దర్జాగా ప్రభుత్వ భూముల కబ్జా....!



- ఖాళీ జాగా కనిపిస్తే మాయం చేస్తున్న భూ బకాసురులు
- నిద్రమత్తులో అధికారులు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎన్నికలు వచ్చి పడ్డాయి. తమను ఎవ్వరు చూస్తారు..? ఎవరు...పట్టించుకుంటారని...? భూ బకాసురులు మరింత రెచ్చిపోతూ ఎంచక్కా తమ పని కానిచ్చేస్తున్నారు. వివరాలలోకి వెళితే... యాప్రాల్ పరిధిలోని సర్వే నెంబర్ 171 లో ప్రభుత్వ భూ కబ్జాలు ఊపందుకున్నాయి. ఎక్కడ ప్రభుత్వ ఖాళీ స్థలాలు కనిపించినా కబ్జాదారులు వాటిని స్వాహా చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసినా అడిగే వారెవరూ లేరనే ధీమాతో కబ్జాదారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. భూముల ధరలు పెరగడంతో భూ కబ్జాలకు పాల్పడుతూ దందాలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టినా, రాత్రి పూట వాటిని తొలగించి ఆ భూమిని చదును చేసి ఎంచక్కా తమ పనులు కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది. భూముల కబ్జా విషయాన్ని ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నా చర్యలు తీసుకునే నాథుడే లేడని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, షెడ్డు నిర్మాణం కోసం పిల్లర్లుగా ఇనుప కడ్డీలు ఏర్పాటు చేశారు. అధికారులు సైతం వీరికే అండగా ఉంటున్నారని గుస గుసలు వినిపిస్తున్నాయి.

ఇదే విషయమై అధికారులను వివరణ కోరగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నిర్మాణాలు చేసుకున్న విషయం తమకు తెలియదని సమాధానమిచ్చారు. స్థానిక రెవెన్యూ యంత్రాంగం తమకేమి పట్టనట్లు వ్యవహరించడం వెనుక అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మండల రెవిన్యూ యంత్రాంగం భూ కబ్జాలపై దృష్టి పెట్టి ఈ ప్రాంతంలోని ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు, పలువురు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

ట్రాక్టర్ అదుపు తప్పడంతో డ్రైవర్ మృతి



నవతెలంగాణ-దుండిగల్

డ్రైవర్ అతివేగంగా ట్రాక్టర్ నడిపి అదుపుతప్పి గుంతలో పడిపోవడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోయ లావాతండ్రి హనుమాన్ వయస్సు(30) వృత్తి రీత్యా డ్రైవర్ ఆయనకు నలుగురు సంతానం. సోమవారం మధ్యాహ్నం1.30 నిమిషములకు డ్రైవర్ లావా భౌరంపేట నుంచి కాజిపల్లికి అతివేగంతో ట్రాక్టర్ నడుపుతూ వెళుతుండగా మార్గ మధ్యమంలో మరన్న దేవాలయం వద్ద వేగంతో ఉన్న ట్రాక్టర్‌ను మలుపు తిప్పే క్రమంలో అదుపుతప్పి ప్రక్కన ఉన్న గుంతలో పడిపోవడంతో డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

పేద విద్యార్థులకు అండగా వాట్సాప్ గ్రూప్ సభ్యులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గం,139 డివిజన్ పరిధిలోని బి.జె.ఆర్ నగర్‌కి చెందిన మాకల భవాని భర్త రాజలింగం వృత్తిరీత్యా ఆటో డ్రైవర్, మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. రాజలింగంకు ముగ్గురు సంతానం. రాజలింగం చనిపోవడంతో పిల్లల చదువు కోసం ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని బి.జ.ఆర్ నగర్‌కి చెందిన వాజీద్, మానవసేవ మానవ సేవ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు దృష్టికి తీసుకురావడంతో, గ్రూప్‌లో ఉన్న సభ్యులతో చర్చించి సోమవారం సభ్యుల సహకారంతో పిల్లల చదువు కోసం రామలింగం సతీమణి మాకల భవానికి రూ.10.000 చెక్కును అందజేయడం జరిగింది. తమ పిల్లల చదువు కోసం సహాయం చేసిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు మాకల భవాని వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, ప్రతినిధులు మహమ్మద్ రషీద్, ఉదారి సత్యనారాయణ యాదవ్, మల్లేష్ యాదవ్, స్థానికుడు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



● **మైనంపల్లి వాణి హన్మంతరావు**

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేసిన అభివృద్ధి పనులే ఈ ఎన్నికల్లో ఆయన విజయానికి దోహద పడుతుందని మైనంపల్లి వాణి హన్మంతరావు ధీమా వ్యక్తం చేశారు. వాజ్ పేయి నగర్, కాకతీయ నగర్‌లలో కాలనీల వాసులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని హామీనిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే మల్కాజిగిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి

బీఆర్ఎస్ హ్యాట్రిక్ గెలుపు ఖాయం



● **కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ గెలుపు ఖాయమని అందుకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ సూచించారు. ఈ మేరకు డివిజన్ పరిధి గిరినగర్ గురుమూర్తి నగర్, ప్రాంతాల బూతు స్థాయి సమావేశం సోమవారం గిరినగర్‌లోని పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నాడని ప్రకటించిన మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరగనుందన్నారు. సంక్షేమ పథకాల గూర్చి ప్రతి గడపగడపకు వివరించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని కార్యకర్తలకు సూచించారు. డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు డేగల రాము, డి.మస్తాన్, ఎండి.నయీమ్, టి.శ్రీనివాస్ గుప్తా, సురేష్, గంజి ఉదయ్, రమ్మీ గౌడ్, మోహన్ లాల్ పాల్గొన్నారు.

బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలి

● **కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

నవతెలంగాణ-బాలానగర్



మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం గౌతంనగర్ పరధిలోని శోభన కాలనీ, అక్షయ ఎంక్లేవ్, మాధవి నగర్, గౌతంనగర్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో గత పదేండ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకు పైఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫతే నగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, కూతాడి రాములు, నసీర్, శశి, సత్యం, బస్వరాజ్, ఎల్లయ్య గౌడ్, బాలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దానంకు బీఫామ్ అందజేత

నవతెలంగాణ-బంజారాహిల్స్



మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సీఎం కేసీఆర్ బీఫా మ్‌ను సోమవారం అంద జేశారు. ఖైరతాబాద్ నియో జక వర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తూ బీఫామ్‌ను పార్టీ అధినేత మాజీ సీఎం కెసిఆర్ చేతుల మీదుగా సోమ వారం ప్రగతి భవన్‌లో అందు కున్నా రు. సోమాజిగూడలో కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన స్వాగతసభలో ప్రజలు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడం కేసీఆర్‌తోనే సాధ్యమని స్థానిక పార్టీ లకే మద్దతు ఇచ్చి గెలిపించాలని ప్రజలను కోరారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుని ఎమ్మెల్యే కాలే రు వెంకటేశ్ ప్రగతి భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అంబర్‌పేట నియోకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఫామ్ ఇచ్చినందుకు కెసిఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయ నతో పాటు బిఆర్ఎస్ నాయ కులు వెంకట్ రెడ్డి, బాగ్ అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ పద్మ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

భారీ ఆధిక్యతతో విజయం సాధిస్తాం

- సీఎంగా కేసీఆర్ ఎన్నిక కావడం తథ్యం : డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ



త్వరలో జరగబోయే ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియో జకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ బౌద్ధనగర్‌లో విస్తృతంగా పాద యాత్ర నిర్వహించారు. అనంతరం స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికి తమ మద్దతు తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ కార్యకలాపాల నిర్వహణలో సికింద్రా బాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని నిత్యం అగ్ర స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని, ఎన్నికల్లో తాము భారీ ఆధిక్యతను సాధించుకోవడంతో పాటు సీఎంగా కెసిఆర్ హ్యాట్రిక్ సాధించడం తథ్యమని ఆయన అన్నారు. తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని సికింద్రా బాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ సోమవారం ప్రారంభిం చారు. బౌద్ధనగర్ డివిజన్ లోని పార్సీ గుట్ట నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ తమకే ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్సీగుట్ట, సంజీవపురం, అశోక్ నగర్, మధురానగర్, రాజీవ్ నగర్, అంబర్ నగర్ ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 50 సంవత్సరా లుగా ప్రజలు ఎదుర్కొన్న ఎన్నో ఇబ్బందులకు తాము పరిష్కారాన్ని చూపామని పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, రామే శ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్ పాల్గొన్నారు. వివిధ కూడళ్లలో పద్మారావు గౌడ్ ను ఘనంగా సత్కరించి దీవించడంతో పాటు మంగళ హారతులతో స్వాగతం పలికారు. పలు బస్తీ ల సంక్షేమ సంఘాల నేతలు , కుల సంఘాల ప్రతినిధులు బీ ఆర్ ఎస్ కు తమ మద్దతు తెలుపుతూ పద్మారావు గౌడ్ ను అభినందించారు. పద్మారావు గౌడ్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను చూసి ప్రతిపక్ష పార్టీలకు దిమ్మ తిరిగింది

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



ముఖ్యమంత్రి శ్రీకల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను చూసి ప్రతిపక్ష పార్టీలకు దిమ్మ తిరిగిపోయిందని మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమ వారం నెక్లెస్‌రోడ్డులోని జల విహార్‌లో మంత్రి అధ్యక్షతన సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహిం చారు.ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్స రాల లో ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలించిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఎకరాకు సాగునీరు, 24 గంటల విద్యుత్ సరఫ రాను ప్రభుత్వం అన్నారు. రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తామని ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంతో పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని పేర్కొ న్నారు.నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఒక్క రూపాయి విలు వైన అభివృద్ధి పనులు ఏమన్నా చేశారా అని ప్రశ్నించారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్న కాంగ్రెస అత్యధిక కాలం దేశం, రాష్ట్రాన్ని పాలించి ప్రజలకు ఏం చేశారో చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. తాము ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాల గురించి మాట్లాడతామని, ఎన్నికల తదనతరం అభి వృద్ధి, ప్రజా సమస్యల పైనే అధికంగా దృష్టి సారిస్తామనే అందరికీ తెలుసునని చెప్పారు. ఏ సమస్య ఉన్నా తమ వద్దకు వచ్చే వారికి పార్టీలకు అతీతంగా అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని చెప్పారు.

బంజారాహిల్స్ పరిధిలో కార్డెన్ సెర్చ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్ నెంబర్ 12, సయ్యద్‌నగర్ బస్తీలో ఆదివారం సాయంత్రం ఏడు గంటల నుండి సుమారు రాత్రి 10 గంటల వరకు వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డివిస్ ఐపీఎస్, ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. దీనిలో భాగంగా దాదాపు 200 ఇండ్లను పరిశీలించి పలువురి స్థానికులను కలిసి విచా రించారు. బంజరాహిల్స్ ఏసీపీ, సుబ్బయ్య,సీఐ సతీష్, ఎస్ఐలు, సుమారు 50నుండి100 మంది పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనట్లు తెలిపారు. అనంతరం పలువురు దగ్గర, గుట్కాలు, సిగరెట్లు, మూడు ద్విచక్ర వాహనాలు 20 మందికి పైగా అనుమానితులను విచారించినట్లు సమాచారం. గతంలో ఈ ప్రాంతంలో రెండుసార్లు హత్య జరిగినట సంఘ టనలు చోటు చేసుకున్నాయని, దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేందుకు ఈ కార్డెన్‌సెర్చ్ నిర్వహించినట్లు డీసీపీ తెలిపారు.

నీటి వృథాతో జీవన మనుగడ ప్రశ్నార్థకమే

- ప్రొఫెసర్ బి.విద్యాసాగర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



నీటి వృథాతో రాబోయే తరం జీవనమనుగడ ప్రశ్నా ర్థకంగా మారనుందని విరించి ఆస్పత్రి నిర్వాహకులు తెలి పారు. సోమవారం వరల్డ్ ఫుడ్ డే సందర్భంగా నీటి ప్రాము ఖ్యతపై పలు కళా శాలలో ప్రత్యేక పోస్టర్ పోటీ అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన విరించి ఆస్పత్రి సిబ్బంది నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా 16 అక్టోబర్‌న ప్రపంచ వ్యాప్తం గా వరల్డ్ ఫుడ్ డే ను ఘనంగా నిర్వహిస్తామని, ఈ సంవత్సరపు వరల్డ్ ఫుడ్ డే థీమ్ అయిన నీరే జీవితం, నీరే ఆహారం-ఎవ్వరినీ వెనుక వదలిపెట్టవద్దు అన్న అంశంపై కళాశాల విద్యార్థులకు ప్రత్యే క పోస్టర్ పోటీ , ఇతర అవగాహన కార్యక్రమాలను నిర్వహి ంచినట్లు తెలిపారు. ఈ పోటీలో నగరంలోని పలు కళాశా లలైన వనితామహా విద్యాలయ,సెయింట్ ఆన్స్, అన్వర్ ఉలూం, ధృవ,మదీనా, సెయింట్ ఫ్రాంసిస్, సెయింట్ జో సెఫ్, జాహ్నవి, కస్తూర్బాలకు చెందిన విద్యార్థులు పాల్గొ న్నారు. వారితో పాటూ విరించి ఆస్పత్రికు చెందిన వైద్యు లు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది కూడా పెద్ద సం ఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పోస్టర్లను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మహిళా వాణిజ్యవేత్త, ఫౌండర్ డైరెక్టర్, ఉమెన్ ఎన్విజన్ కౌన్సిల్ ఫర్ ఎంటర్‌ప్రూనర్‌షిప్ ప్రవీణ నాయుడు, ఫుడ్ టెక్నాలజిస్టు డా.మోహన్ పొలిపాక (హెచ్‌ఓడీ ప్లాంట్ పాంథాలజీ విభాగం, జయశంకర్ తెలం గాణా స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటీ ప్రొఫెసర్ బి.విద్యా సాగర్ పాల్గొనీ మాట్లాడారు. ముందుగా కార్యక్రమంలో ఆహూతులకు ఆహ్వానం పలుకుతూ సీఈఓ డా.సాయి రవి శంకర్మా మాట్లాడుతూ మానవ జీవితంలో నీటికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.నీరు భూమిపై ఉన్న జీవాల మనుగడకు ఎంతో ఆవశ్యకమైన అంశమే కాకుండా భూమి పై 50 శాతం భూభాగంలో నీటి వ్యాపించి ఉందని వివరిం చారు. నీటి వినియోగంపై పూర్తి అవగాహన పెంచు కొని మార్పుకు స్వీకారం చుట్టాలన్నారు. ప్రజలందరికీ సమాన స్థాయిలో ఆహారం అందేలా చర్యలు తీసుకొని అందుకు తగినట్లుగా మంచి వ్యవసాయ విధానాలను ప్రమోట్ చే యాలని అ న్నారు.అపర్ణ నెమలికంటి (విరించి హాస్పిటల్స్) మాట్లాడుతూ జీవితంలో ఆహారం నీటి ప్రాము ఖ్యతను అందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఈ దిశగానే నేడు విరించి హాస్పిటల్స్ వారు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. విద్యార్థులకు, సిబ్బందికి నిర్వ హించిన ఈ పోస్టర్ పోటీల ద్వారా నీటిని వృథా కాకుండా వినియోగించడం పై అవగాహన పెంచడమని ఆమె తెలిపారు. పోస్టర్ పోటీల విజేతలకు విశిష్ట అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్, విరించి గ్రూపు వేదుల సత్యన్నారాయణ,విరించి ఆస్పత్రి ఛీఫ్ డైటీషియన్ అపర్ణ నెమలికంటితో పాటూ పలువురు వైద్యులు,విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి, నిరుద్యోగ మిత్రులారా గ్రామాలకు తరలండి

- రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించండి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-ఓయూ



బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో మళ్లీ విద్యార్థి, నిరుద్యోగులను, సకల తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా ఉన్నదని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆం "ఎస్ పార్టీని ఓడించాలని ఎఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఓయూ అంబేద్కర్ లైబ్రరీ వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు, నిరుద్యోగులు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రతులను సోమవారం చింపేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గ్యారా నరేష్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, ఓయూ అధ్యక్షులు ఇరిగి లెనిన్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అవలంబించిందని కాబట్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని అన్నారు. అదేవిధంగా ఉద్యోగ నోటిఫికేషన్ లను సరైన సమయంలో ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్లను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమవ్వడం, పరీక్షలను వాయిదా వేయడం కారణంగా అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక కూడా నిరుద్యోగ సమస్యతోనే మరణించిందని కానీ అధికార బిఆర్ఎస్ పార్టీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ అమ్మాయి గ్రూప్స్‌కి అప్లై చేయలేదని ప్రేమ వ్యవహారం తోనే ఆత్మహత్య చేసుకుందన్నారు, కాని కొంతమంది ప్రేమ వ్యవహారంతోనే ప్రవళిక అనే అమ్మాయి సూసైడ్ చేసుకున్నదని అధికార ప్రతినిధులు తీర్పులిస్తున్నార న్నారు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ -1, జూనియర్ లెక్చరర్, ఏఈ ఏఈఈ ఎగ్జామ్ పేపర్ లీకులను కారణ మైన వ్యక్తులను ఇప్పటివరకు ఎందుకు తేల్చలేదని వారు ప్రశ్నించారు. విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మంత్రి కేటీఆర్ చేస్తున్నారని రాబోయే ఎన్నికలలో విద్యార్థులు నిరుద్యోగులు గ్రామాలకు తరలి ప్రజలను చైతన్యం పరిచి బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయ కులు రఘు, కళ్యాణ్, భగత్, రాజు, రాధాకృష్ణ, రాఘవేందర్, ప్రసాద్, లింగస్వామి, అనిల్, చాలామంది విద్యార్థులు నిరుద్యోగులు పాల్గొన్నారు.

అట్టహాసంగా హైబిజ్ టీవీ 3వ ఎడిషన్ హెల్త్ కేర్ అవార్డ్స్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆరోగ్య సంరక్షణలో అత్యుత్తమ సేవలు అందించిన డాక్టర్లకు హైబీజ్ టీవీ హెల్త్ కేర్ అవార్డులు ప్రదాన కార్యక్రమాన్ని ఆదివారం నోవా టెల్లో రాత్రి ఘనంగా నిర్వహించినట్లు హైబిజ్ టీవీ నిర్వాహకులు తెలిపారు. కాంటినెంటల్ ఆస్పత్రి సీఎండి, డా.గురుఎన్ రెడ్డికి లైఫ్‌టైంఅచివ్‌మెంట్ అవా ర్డును ప్రదానం చేశారు. అనంతరం విధ కేటగిరీల్లో 45 లెజెండరీ డాక్టర్లు,15 ఆస్పత్రితో పాటు 8 మంది వైద్య నిపుణులకు అరుదైన సత్కారం లభించింది. భారత మాజీ క్రికెటర్ అర్షద్ అయూబ్,డాక్టర్ కె. రాజేశ్వర రావు ఐఎఎస్ (రిటైర్డ్) డాక్టర్ డిటి నాయక్ ఐపిఎస్ అదనపు డిజిపి (రిటైర్డ్),ప్రముఖ సీని యర్ కార్డియాలజీ డాక్టర్ శ్రీధర్ కస్తూరి,మల్లా రెడ్డి హెల్త్ సిటీ ఎం డి,డాక్టర్ సి హెచ్ ప్రీతీ రెడ్డి,టి వెంకట్ రవి కుమార్ బ్రాండ్ మేనేజర్ మార్కెటింగ్ అపర్ణ కన్‌స్ట్రక్షన్ అండ్ ఎస్టేట్స్, డాక్టర్ వై. సుబ్రమణ్యాన్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ అపోలో ఆస్పత్రి అతిథులుగా హాజరై మాట్లాడారు. వృత్తిలో అయినా చేసిన పనికి ఫలితం దక్కితే దాన్ని గౌరవంగా భావించి మెరుగ్గా పనిచేయడానికి తమ సమాజంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

'ఏటీఏ కార్నెట్'పై వర్క్‌షాప్



- హైదరాబాద్ కస్టమ్స్ కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ డీపీనాయుడు

నవ తెలంగాణ-బంజారాహిల్స్

భారతదేశంతో పాటు విదేశాలలో గూడ్స్ (వస్తు వులు) వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఏటీఏ కార్నెట్ గ్రీన్ చానల్‌ను ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ కస్టమ్స్ కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ డీపీనాయుడు తెలి పారు. సోమవారం బంజారాహిల్స్ హయత్ ప్లేస్‌లో ఫిక్కీ (ఎఫ్ఐసీసీఐ) ఆధ్వర్యంలో 'ఏటీఏ కార్నెట్'పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువరు వక్తలు పాల్గొన్నారు. ఏటీఏ అనగా 'అడ్మిషన్ టెంపోరైర్/ టెంప రరీ అడ్మిషన్' అని పిలుస్తారనీ ఏటీఏ కార్నెట్ అనేది భారతదేశంతో సహా 79 దేశాలలో జారీ చేసిన అంత ర్జాతీయ కస్టమ్స్ పత్రం ఇది వస్తువులకు పాస్‌పోర్ట్‌గా పని చేస్తుందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ప్రధానంగా మీడియా, సినిమా, ఎంటర్‌టైన్‌మెంట్ రం గాలు ఏటీఏ కార్నెట్‌ను ఉపయోగించుకుంటున్నాయని, ఇతర రంగాలు పెద్దగా ఉపయోగించుకోవడం లేదని తెలిపారు. ఫార్ములా రేసింగ్ సమయంలో కార్లను దిగు మతి చేసుకుని తిరిగి ఎగుమతి చేసే సమయంలో ఎక్కు వ వినియోగం జరిగిందన్నారు. ఏదైనా ఏటీఏ కార్నెట్ వినియోగాన్ని సులభతరం చేయడంలో హైదరాబాద్ కస్టమ్స్ ముందంజలో ఉంటుందని నేను హామీ ఇస్తు న్నారని వివరించారు. ఎలక్ట్రానిక్ డేటా నుంచి ఈడీఐ సిస్టమ్, దిగుమతి, ఎగుమతి కోసం ఎలక్ట్రానిక్ పోర్టల్, రిస్క్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఇక్కడ ప్రతి సరుకును భౌతిక పరీక్షకు బదులుగా 90 శాతం సరుకులను రిస్క్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా క్లియర్ చేస్తారన్నారు. ఇక్కడ సిస్టమ్ గుర్తించి క్లియరెన్స్ ఇస్తుందని, కొన్ని సందర్భాల్లో మాత్రమే, సిస్టమ్ పరీక్ష కోసం ఎంపిక చేస్తుంద న్నారు. హైదరాబాద్ ఎయిర్ కార్గోలో మాకు 24/7 కస్టమ్ క్లియరెన్స్ కూడా ఉందన్నారు. అయినప్పటికీ ఎక్కువ మంది దీనిని ఉపయోగించరని తెలిపారు.డైరెక్ట్ పోర్ట్ డెలివరీ కూడా ఉందన్నారు. దిగుమతి చేసుకున్న వస్తు వుల కంటైనర్లు నేరుగా వ్యక్తుల ఫ్యాక్టరీకి వెళ్లవచ్చన్నారు. ఎగుమతుల కోసం నేరుగా పోర్ట్ ఎంట్రీ ఉందని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ట్రేడ్ ఫెసిలిటేషన్ నిపుణుడు, కన్సల్టెంట్, ఏడీబీ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఏటీఏ కార్నెట్ ఇంకా పెద్దగా ప్రాచుర్యం పొందలేద న్నారు.ఏటీఏ కార్నెట్ అనేది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దేశాలలో వస్తువులను తాత్కాలికంగా చేర్చడానికి, భారతదేశానికి తీసుకురావడానికి,తిరిగి పంపడానికి ఒక పరికరం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐసీసీఐ డైరెక్టర్ ఎస్ విజయలక్ష్మి, 'ఏటీఏ కార్నెట్'పై ఫిక్కీ పాత్ర, అప్లికేషన్ విధానాలు, ప్రయోజనాలపై మాట్లాడారు. చక్రవర్తి ఏవీపీఎస్, చైర్, ఇంటర్నేషనల్ ట్రేడ్, ఎఫ్టీసీసీఐ సుమీత్ గుప్తా,అసిస్టెంట్ సెక్రటరీ జనరల్, ఫిక్కీ, సురేష్ కుమార్ సింఘాల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఫిక్కీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు సీమాంధ్రుల సంపూర్ణ మద్దతు

- తెలంగాణ సీమాంధ్ర వెల్ఫేర్ అసోసియేషన్ కూకట్‌పల్లి

నవతెలంగాణ-బంజారాహిల్స్



సంపూర్ణ మద్దతు తెలుపుతారని తెలంగాణ సీమాం ధ్రుల సంక్షేమ సంఘం కన్వీనర్ ఆర్ రమణరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో 50లక్షల మంది తెలంగాణ సీమాం ధ్రులు మద్దతు పలికారని,తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌ జింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామో దర్‌రావు నాయ కత్వంలో జంటనగరాలోని అనేక ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి, అనంతరం ప్రధాన సమావేశానికి మంత్రి కేటీ ఆర్‌ని ఆహ్వానించి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశా నట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో పోటీ చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ ఓట్లు వేసి గెలిపించుకున్నామన్నారు. సీమాంధ్రులు సీఎం కేసీఆర్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతూ బీఆర్ఎస్ నాయకుల ంతా గత పదేండ్లుగా ఎలాంటి వివక్ష చూపకుండా సొంత వారిలా చూసుకుంటున్నారని తెలిపారు. త్వరలోనే నియో జకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి సీమాం ధ్రులందరూ ఒకే తాటిపై నిలబడి ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్‌కు ఓట్లు వేసేలా చొరవ తీసుకుంటామన్నారు. బీఆర్ ఎస్‌కు బాసటగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ సమా వేశంలో సంఘం నాయకులు జీఎన్ సత్యనారాయణ, పి. కామయ్య, అమూల్య రెడ్డి, బాలకృష్ణ, జీవీ నాయుడు, సతీశ్ యాదవ్, ఇస్మాయిల్, మల్లికార్జున రావు, జాన్ కెన్నడీ, జెమిని చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పోటీకి సిద్ధం.. అవకాశం ఇవ్వండి : శిల్పచారీ

నవతెలంగాణ-ఓయూ



వైయస్సార్ తెలం గాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మి లమ్మ ఆదే శాల మేరకు సికిం ద్రా బాద్ నియోజకవర్గ ఎమ్మె ల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి దరఖాస్తును లోటస్పాండ్ లోని పార్టీ కార్యాలయంలో కేఎస్ శిల్పాచారి, సికింద్రాబాద్ అన్ని డివిజన్ ప్రెసి డెంట్‌లతో కలిసి పార్టీ నేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీతాఫల్ మండి డివిజన్ ప్రెసిడెంట్ గీత, అడ్డగుట్ట డివిజన్ ప్రెసిడెంట్ పంకటి జై.కు మార్, కార్యకర్తలు శ్యాము అభిషేక్, రాజపుత్ర జోగి సిద్ధూ, మధుల వేణు కుమార్, షేక్ సల్మాన్, పద్మ మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలు వృథా చేయొద్దు



- ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణ

నవతెలంగాణ-ఓయూ

ప్రతి ఒక్కరు ఆహార పదార్థాలు వృథా చేయడం మానాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల లక్ష్మీ నారాయణ అన్నారు. సోమవారం టెక్నాలజీ కళశాల డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కళశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జాతీయ ఆహార దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 20శాతం మందికి ఆహారం లేదని మరొక 20శాతం మందికి పౌష్టికాహారం లేక అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నా రన్నారు.ఈ సంవత్సరం నీటి వృథా చేయరాదు అనే నినాదంతో ముందుకు పోవడం హర్షణీయం అన్నారు. ఓయూ ఫుడ్ టెక్నాలజీ విభాగం కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో తెలంగాణ వెట ర్నరీ యూనివర్సిటీ సైంటిస్టు డా.ఎస్.దినేష్, కళశాల ప్రిన్సిపాల్ ప్రో.సాయిలు, ప్రొ.వివి.బస్వ రావు, ప్రొ.హాయ వదన, ప్రొ.శ్రీను నాయక్, రమేష్ కుమార్, డా.వెల్లంకి భాస్కర్, డా.పరశురాం, రేణు, షకీరా, ఉద్యో గులు, విద్యా ర్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో అశాంతి చెలరేగిపోతోంది

- ప్రొఫెసర్ డాక్టర్ ప్రిన్స్ విలియం హ్యూం

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఏ దేశంలో చూసి నా హింస వాతా వర ణం పెరిగిపోతుం దని మను షుల్లో మానవ త్వపు స్థాయి దిగజారి పోయి, నానాటికీ యు ద్ధ వాతావరణం పెరిగి పోయి మానవ సంబం ధాలు అడుగంటిపోతు న్నాయని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రిన్స్ విలియం హ్యూం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ ధనిక పేదల మధ్య అంతారాలు పెరి గి పోవడంతో పేదల పట్ల ధనికులకు నిర్లక్ష్యం చిన్నచూపు వుంటు న్నాయి. కాగా ధనికుల పట్ల నిరుపేదల్లో ఆవేశం ఆక్రోశాలు పెరిగిపోయి ఒకరిపై ఒకరికి ఈర్ష్యా ద్వేషాలతో సమాజంలో అశాంతి పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది యువత కొన్ని తప్పుడు మార్గాలలో నడుస్తూ భ్రష్టుపట్టిపోతున్నారని సమాజిక రుగ్మతలు దేశాభివృద్ధిని కుంటుపరుస్తా యని అసోసియేట్ ప్రొఫెసర్ డా.ప్రిన్స్ విలియం హ్యూమ్ వివరించారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-ఓయూ

శ్రీదేవి శరన్నవరాత్రి మహో త్సవ ప్రయుక్త శ్రీ భూనీల సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవ స్థానం గోకలే నగర్ వారి ఆధ్వ ర్యం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘ నంగా నిర్వహించారు సోమవారం ఊరపోచమ్మ దేవాలయంలో అమ్మ వారు శ్రీమ హేశ్వరీదేవిగా అమ్మ వా రు భక్తులకు దర్శనమిచ్చారు. బీజేపీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు శ్రీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొ రేటర్ జీహెచ్ఎంసీ బీజేపీ ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరీష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఆలయ చైర్మెన్ కక్కిరేణి హ రీష్ మాట్లాడుతూ సోమవారం భూ నీల సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారన్నారు.

డప్పు కొట్టి నిరసన వ్యక్తం చేసిన మహిళ

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ తొలి రోజు బౌద్ధనగర్ డివి జన్ డివిజన్ స్థాయిలో ప్రచారం ప్రారంభించారు. తొలి రోజే చే దు అనుభవం ఎదురైంది. సికింద్రా బాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని పార్సిగుట్టలో సోమవారం తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిం చారు. ప్రచార కార్యక్రమంలో ఓ మహిళ తమ గల్లీకి పద్మారావు రావద్దు అంటూ..చీపురు కట్ట పట్టుకొని, డప్పు కొట్టి ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసి నిరసన వ్యక్తం చేసింది.పార్సిగుట్టలో ఏర్పాటు చేసిన వైన్‌షాప్ తొలగించాలని కోరారు. సమస్య ఉందని చెప్పిన ప్పుడు రాని పద్మారావు ఎన్నికల సమయంలో తమ బస్తీకి ఎందుకు వస్తున్నాడని ఆమె ప్రశ్నిం చింది. పార్సిగుట్ట చౌరస్తాలో నడుస్తున్న వైన్ షాపుల వల్ల స్థానిక ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, వెంటనే వాటిని తొలగించాలని గతంలో చాలాసార్లు పద్మరావు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. తాను ఇరవై ఒక్క రోజు ధర్నాకు దిగిన పట్టించుకోని పద్మారావు, ఈ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎందుకు వస్తున్నాడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ డప్పు తో నిరసన తెలిపింది. అక్కడే ఉన్న పోలీసులు ఆమెని అడ్డుకొని పక్కన కూర్చోబెట్టారు. పద్మా రావు గౌడ్ అటువైపు రాకపోవడంతో సమస్య సద్దుమణిగింది.

ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో నైతిక విలువలు కరువు

- లోక్‌జనశక్తి పార్టీ

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రజాస్వామ్యంలో నైతిక విలువలతో ముందుకు వెళితే సమాజం వికసిస్తుందనీ కానీ ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో నైతిక విలువలు సామాజిక న్యాయం ఫరిడవిల్లుతుందని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మినేని వికాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం సోమా జిగూడ ప్రెస్‌క్లబ లో నిర్వహించిన మీడియా సమావేశంలో లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఏళ్ల తరబడి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక రాజకీయ పార్టీలు, ఎన్నో వాగ్దానాలు చేశాయి. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ధనికులు మరింత ధనికులుగా పేదవారు మరింత పేదరికంలో పేదలుగా సమాజంలో అంతరాలు పెరిగిపోతున్నాయని ఇటువంటి అసమానతలను రూపు మాపడానికి లోక్ జనశక్తి పార్టీ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటు రామ్ విలాస్ పసివాన్ స్థాపించిన పార్టీకు ప్రస్తు తం ఆయన కుమారుడు చిరాగ్ పాశ్వన్ నేతృత్వం వహిస్తు న్నారని తెలియజేశారు. ప్రస్తుతం ఎన్డీఏ లో వున్నాం కానీ తెలంగాణాలో స్వతంత్రంగానే పోటీ చేస్తామని అన్నారు. మా పార్టీ అధికారంలోకి వస్తే జర్నలిస్టులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. జనరల్ స్థానాలలోనూ ఎస్సీ ఎస్టీ బీసీలకు పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు.

ఇండో యూరోపియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలంగాణ కో -ఆర్డినేటర్‌గా నర్రా సుఖేంధర్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ ప్రాంతానికి చెందిన నర్రా సుఖేందర్ రెడ్డి ప్రస్తుతం భారత రక్షా మంచ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా, నర్రా ఫౌండేషన్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అందుకుగాను వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఇండో యూరోపియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్, సీఈవో విజయ్ తివారి, సెక్రటరీ జనరల్లక్ష్మీ రాగూర్, సుఖేందర్ రెడ్డిని ఇండియన్ యూరోపియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రెన్యూర్ తెలంగాణ కోఆర్డినేటర్ గా నియమించారు. అందుకు వారు మనసూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్గనైజషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాడనికి తెలంగాణ విశ్వవిద్యాలయాల సమన్వయంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రతీ గ్రామాన్ని ఒక చిన్న, మధ్య తరహా కుటీర పరిశ్రమలు స్థాపించి వాటి ద్వారా వచ్చిన ఉత్పత్తులకు విదేశీ గిరాకీ కల్పించే విధంగా కృషి చేస్తుంది. ఇందులో 27 గ్రామ పంచాయత్ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల తరపున తెలంగాణ కో ఆర్డినేటర్ గా నర్రా సుఖేంద్ర రెడ్డి ని నియమించారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో అల్వాల్‌లో పోలీసులు వాహనాలు తనిఖీని ముమ్మరం చేశారు. సోమవారం చెక్ పోస్ట్ ల వద్ద అన్ని వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. సీఐ ఆనంద్ కిషోర్ ఆధ్వర్యంలో పోలీసులు టూ వీలర్స్ , బస్సులను,కార్లను, ఆటోలు, కార్లు,మినీ వ్యాన్లు తదితర వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఆనంద్ కిషోర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ఎన్నికల రూల్స్ పాటించాలని సూచించారు. రూ. 50 వేలకు మించి ఉంటే దానికి సంబంధించిన రశీదు ఉండాలని లేనిపక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరించారు. డీఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్య లు తప్పవని హెచ్చరిం చారు. రూ 10,000 కు మించి నగదు వస్తే అది గ్రీవియ న్స్ కమిటీ కి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

"పని వల్ల ఒత్తిడి పెరగదు పని గురించిన ఆలోచన వల్ల ఒత్తిడి పెరుగుతుంది
అందుకే ఆలోచనలను వాయిదా వేయాలి పనులు వెంటనే చేయాలి"

IN THE COURT OF THE HON'BLE XX th JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.NO. 181 OF 2022

Between:
1. Vittal Mahender son of Late V. Mahanandam Aged about 59 years. Occ; Government Service.
2. Vittal Maheshwar son of Late V. Mahanandam,Aged about 56 years, Occ: Government Service, both are residents of 8-2-45 & 46 Srinagar colony road, Panjagutta, Hyderabad – 500 082.

Phone No. 9491421829, 9848412053 ...Plaintiffs

AND

Smt Lenkala Renuka wife of Karra Raju,Aged about 35 years, occ: Proprietor of M/s Shiva Sai Home Decors,H.No.8-2-45 &46, Ground Floor, Shop No.3, Sri Nagar Colony Road, Panja gutta, Hyderabad – 500 082.Also at 10 SRT, Besides RBI Quarters, Ameerpet, Hyderabad. 500016. ...Defendant

Phone No. 8367030710., 9705210710, 9121780100 ......Defendant

